విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా/పోస్టుద్వారా	
నెలకు	రు. 5-40	రు. 6-00
3 నెలలకు	16-20	18-00
6 నెలలకు	32	35-00
సంవత్సరమునకు		70-00

ఆదివారంతో సహా ఒక . . . 18 పైసలు

VISALAANDHRA Phone No. 75301 ★★★ Regd No. H/WJ/47

విశాలాంధ్ర

సంపుటి 24 సంచిక 20 | విజయవాడ 25-4-74 గురువారం | 4 పేజీలు 18 పైసలు

సిమెంట్ పంపిణీ అధికారం

విశాఖపట్నం, ఏప్రిల్ 24

వినిమయదారులకు సిమెంట్ కేటాయింపులకు సంబంధించిన పూర్తి అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వం స్వీకరించినదని పరిశ్రమల శాఖ డైరెక్టర్ శ్రీ పి. యస్. కృష్ణన్ యిక్కడ పత్రికలవారికి తెలియచేశారు.

జాతీయ విత్తనాల కార్పొరేషన్ వ్యవహారాలపై దర్యాప్తు కమిటీ

రాజ్యసభలో వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ షింథే వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

కలకత్తాలోని జాతీయ విత్తనాలకార్పొరేషన్ విత్తనాలకు ఉద్దేశించిన గోధుమలను గౌహతిలోని పిండిమిల్లుకు అమ్మివేసిందన్న ఆరోపణపై కేంద్రం దర్యాప్తు కమిటీని ఏర్పాటు చేసిందని వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ షింథే నేడు రాజ్యసభలో వెల్లడించారు.

ఆ ఆరోపణకు సంబంధించి పలువురు సభ్యులు అందోళన పూర్వకంగా అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన పై విషయం తెలిపారు.

మరో సభ్యుని ప్రశ్నకు సమాధానమిస్తూ అస్సాంలో ఎంపికైన 150 క్వింటాళ్ళ గోధుమ విత్తనాలను కేటాయించామన్నారు.

150 క్వింటాళ్ళ విత్తనాలు ఏ ఏ డీలర్ల పేరిట ఎంతెంత మొత్తం కేటాయించిందీ వివరాలు తెలుసుకుంటున్నామన్నారు.

జాతీయ విత్తనాల కార్పొరేషన్‌లో అవకతవకలు, క్రమశిక్షణారాహిత్యం అరికట్టవలసిన చర్యలు పెత్తరిల్లుతున్నదని పలువురు సభ్యులు విమర్శించారు.

కార్పొరేషన్‌లో క్రమశిక్షణాలోపంపున్న విషయం నిజమేనని మంత్రి షింథే అంగీకరించారు.

విత్తనాల కార్పొరేషన్‌లో అరాజకత్వం ఆపాదిస్తూ పుస్తకం అవతరించిందని అక్కడి మూర్ కమిటీ అభిప్రాయపడ్డట్లు కార్పొరేషన్ పనితీరుపట్ల విమర్శలు వెల్లువెత్తాయని శ్రీ చంద్రశేఖర్ విమర్శించారు.

భూపేష్ విమర్శ

విత్తనాల కార్పొరేషన్ బంగ్లాదేశ్‌కు ఖుర్చిపోయిన బంగారమంటూ విత్తనాలు ఎగుమతిచేసి విదేశాల్లో భారతదేశ ఎదుట ప్రతిష్ఠను మంట గలిపిందని కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా విమర్శించారు.

ఆ విషయంపై కూడా దర్యాప్తు జరిపించామని మంత్రి చెప్పారు.

కలకత్తాలోని విత్తనాల కార్పొరేషన్‌పై దర్యాప్తు ముగియగానే ఫలితాలను చెప్తానని సభకు హామీ ఇచ్చారు.

ఇదీ లోకం



మంత్రివర్గ విస్తరణ బాధ్యత గఫూర్‌కు అప్పగింత

పాట్నా, ఏప్రిల్ 24

మరికొందరు అసమ్మతి వర్గీయులను చేర్చుకోవటంద్వారా బీహార్ మంత్రివర్గాన్ని విస్తృతపరచే విషయాన్ని కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ నిర్ణయానికి వదలివేసింది.

ఢిల్లీ నుండి నేటి మధ్యాహ్నం ఇక్కడకు వచ్చిన శ్రీ గఫూర్ విమానాశ్రయంలో పత్రికల వారికి పై విషయం తెలియచేశారు.

పార్టీలో ఐక్యతను పరిరక్షించేందుకు కృషి చేయవలసిందిగా కేంద్ర నాయకత్వం తనను కోరిందని ఆయన చెప్పారు.

ఈ సంగతి ఏవిధ ఇబ్బందులు ప్రశ్నించగా, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శంకర్ దయాళ్ శర్మ, రక్షణమంత్రి శ్రీ జగజీవన్ రామ్‌లతో తాను చర్చలు జరిపానని ఆయన అన్నారు.

తక్షణమే మంత్రివర్గాన్ని విస్తరించే అవకాశాన్ని గురించి ప్రస్తావించగా, యిది కొన్నిరోజుల వ్యవధిలోనే నిర్ణయించే విషయం కాదన్నారు.

అది విమానాశ్రయంలో ఢిల్లీనుండి తిరిగివచ్చిన అసమ్మతివర్గీయులకు చెందిన శాసనసభ్యులు శ్రీ జయనారాయణ్, ఉభయసభ్యులైనా ఉమ్మడి వైఖరి అవలంబిస్తేనే ఐక్యత సాధ్యపడుతుందన్నారు.

అసమ్మతి వర్గీయులకు చెందిన శ్రీరాజ్ అలన్ సింగ్ యాదవ్, శ్రీ నాగేంద్ర ఝా, శ్రీ రామేశ్వర్ ప్రసాద్ సింగ్ లు ఇంకా ఢిల్లీలోనే వున్నారు.

మంత్రివర్గంలో చేరేందుకు సురేష్ కుమార్ తిరస్కృతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

బీహార్‌లో పునర్వ్యవస్థీకరించబడిన మంత్రివర్గంలో చేరటానికి రక్షణమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ కుమారుడు శ్రీ సురేష్ కుమార్ నేడు తిరస్కరించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్‌కు ఆయన పై పేరున నేరోజు లేఖ వ్రాశారు. ప్రస్తుత పరిస్థితులలో మంత్రివర్గంలో చేరటంకంటే వెలుపలవుండి కాంగ్రెసు పార్టీకి, రాష్ట్ర ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవ చేయగలనని తాను భావిస్తున్నట్లు లేఖలో తెలిపారు.

ముందుగా తనకు తెలియచేయకుండా ఏప్రిల్ 18న ఆకాశవాణి మంత్రివర్గ సభ్యులలో ఒకరిగా తన పేరును ప్రకటించటం పట్ల శ్రీ సురేష్‌కుమార్ ఆశ్చర్యాన్ని వెల్లడించాడు.

ఏప్రిల్ 22వ తేదీన 11 గంటలకు ప్రమాణ స్వీకారానికి రాజభవనానికి రావలసిందిగా రాష్ట్ర గవర్నరు కార్యదర్శినుండి తనకు ఏప్రిల్ 20 తేదీ మాత్రమే లేఖ అందిందని చెప్పాడు

ముఖ్యమంత్రి శ్రీ గఫూర్ ఎలుకూడు విజ్ఞప్తి చేసినప్పటికి శ్రీ సురేష్‌కుమార్ మంత్రివర్గంలో చేరటానికి తిరస్కరించటాన్నిబట్టిచూస్తే మంత్రివర్గం పునర్వ్యవస్థీకరణపట్ల శ్రీ జగజీవన్‌రామ్ వ్యక్తిపరమైన అగ్రహం తగ్గట్లుగా కనబడటంలేదు.

విజయవాడలో

నేటి గరిష్ఠ ఉష్ణోగ్రత. 104.4 ఫారన్‌హైట్ డిగ్రీలు.

శ్రీ రాజేశ్వరరావు విజ్ఞప్తి

వ్యవసాయ కార్మిక మహాసభ విజయానికై

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

మే 3,4,5 తేదీలలో ఆంధ్రప్రదేశ్‌లోని తెనాలి పట్టణంలో జరగనున్న అఖిలభారత వ్యవసాయకార్మిక మహాసభను జయప్రదం చేయడానికి తీవ్ర కృషి చేయాలని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు నేడొక ప్రకటనలో పార్టీ శాఖలన్నిటికీ విజ్ఞప్తి చేశారు.

మహాసభకు సాధ్యమైనంత ఎక్కువమంది ప్రతినిధులు హాజరు కావడానికి, మహాసభ ప్రాముఖ్యతను వివరించడానికి పార్టీ శాఖలన్నీ కృషి చేయాలని అయనకోరారు.

ఇటీవల కేరళ అసెంబ్లీ ఆమోదించిన భూసంస్కరణ చట్టాల్లో అన్ని రాష్ట్రాల్లోనూ వ్యవసాయ కార్మికులకు హామీలు కల్పించాలని, సమగ్రమైన భూసంస్కరణలు రూపొందించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా జరగబోయే మహోద్యమానికి ఈ మహాసభ ప్రబల స్ఫూర్తినిస్తుందని శ్రీ రాజేశ్వరరావు ఉద్ఘాటించారు.

విదేశాలనుండి గోధుమ దిగుమతి

రాజ్యసభలో షింథే వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

భారతదేశం ప్రస్తుతం ఆస్ట్రేలియా, కెనడా, అమెరికానుండి కొంతమేరకు గోధుమలను కొనుగోలు చేస్తున్నదని ఆహార శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షింథే నేడు రాజ్యసభలో తెలియజేశారు.

శ్రీ ఓ. పి. త్యాగి ప్రశ్నకు ఆయన సమాధానంచెబుతూ జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ఏ మేరకు గోధుమను దిగుమతి చేసుకుంటున్నదీ తెలియజేయటం సందిగ్ధం కాదని అన్నాడు.

ఇటీవల ఆస్ట్రేలియాలో తుఫాను సంభవించి గోధుమల దిగుమతికి సంబంధించి క్షేత్రకారిక ఒప్పందం చేసుకోవలసిన అవకాశాలను పరిశీలించామని అన్నాడు.

నూతన విద్యా విధానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

వచ్చే విద్యా సంవత్సరంనుండి పదవ తరగతి, రెండు సంవత్సరాల ఇంటర్‌మీడియట్, మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సుగల విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాలని పలు రాష్ట్రాలు సంకల్పించినట్లు విద్యాశాఖ మంత్రి శ్రీ డి. పి. యాదవ్ నేడు రాజ్యసభలో తెలియజేశారు. కేరళ, కర్నాటక రాష్ట్రాలు ఇప్పటికే నూతన పద్ధతిని ప్రవేశపెట్టామనీ అన్నారు. త్రిభాషా సూత్రం ప్రకారమే మిగతా రాష్ట్రాలు ప్రవేశపెడతాయని చెప్పారు.

ఢిల్లీలో నెవిన్ చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

బర్మా ప్రధానమంత్రి జనరల్ నెవిన్ ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలపై కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖమంత్రి శ్రీ నుర్ హ్యూమ్యాం, జలవిద్యుత్ శాఖమంత్రి శ్రీ కె.సి. పంత్, వాణిజ్యశాఖమంత్రి శ్రీ డి. పి. ధర్‌తో సౌహార్దపూర్వకంగా రాష్ట్రపతి భవన్‌లో నేడు విడివిడిగా చర్చలు జరిపారు.

శ్రీ పంత్ మొదట నెవిన్‌ను కలుసుకొని బర్మాలో వ్యవసాయ పరిస్థితిని గురించి 20 నిమిషాలపాటు చర్చించారు.

ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తొలగింపుకై డిమాండ్

రాజ్యసభలో అన్నిపక్షాలవారిచే

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ కాళీశ్వర ప్రసాద్‌ను సాయంత్రం లోగానే ఆ పదవి నుండి తొలగించాలని నేడు రాజ్యసభలో పలువురు కాంగ్రెస్ సభ్యులతోసహా ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు

పలువురు "ప్రముఖులు" ఢిల్లీలో ప్రవేశించే స్థలాలు కాచేసిన ఘటనపై 100 నిముషాల పాటు జరిగినచర్చ సందర్భంగా పై విధంగా డిమాండ్ చేశారు.

ఈ విషయంపై హోం వ్యవహారాల స్టేట్‌మంత్రి శ్రీ రామనివాస్ మిర్ధా సభ్యుల ఫిర్యాదులకు ఎటువంటి సమాధానమూ ఇవ్వలేదు.

ఈ సమస్య ప్రస్తుతం కోర్టులో నున్నప్పటికీ సాక్షాత్తూ మంత్రి సభ్యుల డిమాండ్‌ను నిర్దిష్టమైన సమాధానం ఇవ్వలేదు.

ఢిల్లీ విమాన స్థలాల సంరక్షణంలో రాష్ట్రపతి శ్రీ గిరి కోడలు శ్రీమతి మోహనిగిరి, ఉపరాష్ట్రపతి బాబూజగజీవన్ రామ్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ సహా - యింకా తదితర ప్రముఖుల పేర్లు వినవస్తున్నాయని ఎలుగుపడు సభ్యులు అన్నారు.

న్యూ (ఫ్రెండ్స్) కోఆపరేటివ్ హౌస్ సొసైటీలో కొత్త ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడం శ్రీ గిరి కోడలు రాష్ట్రపతి భవన్ కాకుండా హౌస్‌ను ఉపయోగించిన వ్యక్తిగా రాష్ట్రపతి తమ వైపున్న వ్యక్తులు మరియు సెక్రటరీ యాయ్, శ్రీ స్టీఫెన్ హౌస్ పేరిట వ్రాశారని శ్రీ రాజ్‌నారాయణ్, శ్రీ స్టీఫెన్ హౌస్ పేరిట వ్రాశారు. ఉన్నత స్థానాలలో వున్న వ్యక్తులు కొందరు, కొందరు చేసిన దుర్మార్గంలో వారి తోడ్పాటు ఉందో, లేదో తేలేవరకు, వారిని నిందించవద్దని శ్రీ చంద్రశేఖర్ (కాం) తెలిపారు.

రాష్ట్రపతి భవన్ విడిచిపెట్టి, వేరే మరొకచోట వుండవలసినదిగా శ్రీమతి మోహనిగిరికి రాష్ట్రపతి చెప్పారని చంద్రశేఖర్ తెలిపారు

కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ క్రింద విశేష స్థలాలు కేటాయించబడిన వారి జాబితాను ఒక వ్యక్తికి నుండే రాజనారాయణ్ చదివి వినిపించారు ఆ జాబితాలో ఉన్నత ప్రభుత్వ అధికారులు, సెక్రటరీలు, జాయింటు సెక్రటరీలు, తదితర అధికారులు, వారి బంధువులపేర్లు వున్నాయి.

తీవ్రపరిణామాలు అయ్యేవరకు పైన పేర్కొనబడిన వారిని ఉద్యోగాల నుండి విడుదల చెయ్యాలని చంద్రశేఖర్ అన్నాడు. వారిని ఉద్యోగాలనుండి వెంటనే తొలగించవలసినదిగా నరేష్ హెచ్ చెప్పారు.

న్యూ (ఫ్రెండ్స్) కోఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీలో కొత్త సభ్యుల ప్రవేశం, ప్లాట్ల కేటాయింపు సమస్యపై సావధాన తీర్మానం ప్రవేశపెట్టబడింది ప్లాట్ కేటాయింపులకు వ్యతిరేకంగా విస్తృత స్థాయిలో నిరసన వ్యక్తం చేయబడింది.

ఉన్నత స్థానాలలో వున్న నిరంకుశోద్యోగులు, ధనికులు, పలుకుబడిగల వ్యక్తులు, ఢిల్లీ లెఫ్టినెంటుగవర్నరుసహా, అధికారాలతో విశేష స్థలాలను సంపాదించారని శ్రీ హుమాయిన్ కబీర్ పేర్కొన్నారు. నేటి సాయంత్రం సూర్యాస్తమయానికి ముందే గవర్నర్‌ను బర్తరఫ్ చెయ్యాలనీ, ఆ సొసైటీని రద్దు చెయ్యాలని అయన డిమాండ్ చేశారు.

ఆస్ట్రియా అధ్యక్షుని మృతి

వియన్నా, ఏప్రిల్ 24

ఆస్ట్రియా అధ్యక్షుడు ఫ్రాన్స్ జోనాస నేడిక్కడ మరణించారు. ఆయన వయసు 71.

ఆయన 1965 లోనూ 1971 లోనూ ఆస్ట్రియా అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.

ప్రస్తుతం ఐ. రా. స. ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న కర్ట్‌వాల్డీమ్ 1971 లో ఆయనతో అధ్యక్షపదవికి పోటీచేసి ఓడిపోయారు.

ఆస్ట్రియా రాజ్యాంగం మేరకు వెంటనే అధ్యక్షపదవికి ఎన్నికలు జరగవలసి వుంది.

పంజాబ్‌లో విద్యుత్ ఉద్యోగుల సమ్మె

9 వ రోజుకు చేరిక

చండీఘర్, ఏప్రిల్ 24

పంజాబ్‌లోని విద్యుత్ ఉద్యోగులసమ్మె నేడు 9వ రోజుకు ప్రవేశించింది. పలితంగా పంగ్రూపు, హరీపూర్, కపుర్తలాజిల్లాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది

సమ్మె చేస్తున్న ఉద్యోగులపై తర్వాత జరిపేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదని పంజాబ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీబోర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ శేఖర్‌సింగ్ ఒక ప్రకటనలో పేర్కొన్నాడు.

రామన్నపేట నియోజకవర్గంలో

కాంగ్రెసు అభ్యర్థికి మద్దతుగా అధికార దుర్వినియోగం

(మా ప్రత్యేక విలేకరి)

రామన్నపేట, ఏప్రిల్ 24

రామన్నపేట నియోజకవర్గంలో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి, కాంగ్రెసు అభ్యర్థి మరో ఇండిపెండెంటు అభ్యర్థి పోటీ చేస్తున్నారు. ప్రధానమైన పోటీ కమ్యూనిస్టు పార్టీ, కాంగ్రెసుపార్టీ అభ్యర్థుల మధ్యనే వుంది. కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిని మార్క్సిస్టుపార్టీ బలపరుస్తున్నది.

ఈ నెల 22 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు యీ నియోజకవర్గంలో పర్యటించారు. రామన్నపేటలోను, మోత్కూరులోను జరిగిన రెండు ఎన్నికల సభలలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రాక సందర్భంగా పెద్ద మొత్తంలో అధికార దుర్వినియోగం జరిగింది నల్గొండ ఆర్. టి. వో. జిల్లాలో 25 లారీలను, 15 జీపులను పోలుచేసి రామన్నపేటలో జరిగిన ముఖ్యమంత్రి సభకు ప్రజలను చేరవేయటం జరిగింది. అదే విధంగా మోత్కూరు సభకు లారీలను పోగు చేయడానికి అధికార యంత్రాంగాన్ని వుపయోగించినట్లు వార్తలు వచ్చాయి నల్గొండ ఆర్.టి.ఓ. ఒక నిష్పక్షపాతి అధికారి కాకుండ కాంగ్రెసు సభలను జయప్రదం చేసే కార్యకర్తగా పని చేయడం దురదృష్టకరం. కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల కార్యక్రమంలో పాల్గొన్న కొందరు కార్యకర్తలపై తప్పుడు కేసులను బనాయించడానికి పూనుకొన్న పనులు కూడా కొన్ని జరిగాయి.

రామన్నపేట ఎన్నికల సభలో సుమారు 3 వేల మంది కంటే యెక్కువగా ప్రజలు పాల్గొనలేదు. అంటే లారీలలో, జీపులలో చేరవేసిన ప్రజలే యిందులో ఎక్కువ సంఖ్యలో వున్నారు. ఎన్నికలలో అధికార యంత్రాంగాన్నంతా కాంగ్రెసుకు అనుకూలంగా వుపయోగించడం, యే విధంగా నిష్పక్షపాతంగా, ప్రజాస్వామికంగా జరపడానికి అవకాశంగా తయారైంది. ఈ విషయంలో చీఫ్ ఎలక్షన్ ఆఫీసరు తగు చర్యలు తీసుకొని యికముందైనా ప్రభుత్వ యంత్రాంగం అధికారపార్టీకి అనుకూలంగా పాల్గొనకుండా తక్షణమే చర్యలు తీసుకోవలసి వుంది.

ఇక రామన్నపేట సభలో ముఖ్యమంత్రి ఉపన్యాసం బోడి అయిన పనికిగాని వ్యక్తిగా అయినగాని, యే మాత్రం గౌరవం తెచ్చేదిగా లేదు అని అయన ఉపన్యాసం విన్నవారు అనేకమంది వాపోతున్నారు. కమ్యూనిస్టుపార్టీపై తోకజాడు విసురులు వేశారు. తద్వారా తన స్థాయినే దిగజార్చుకున్నారు.

ఈ రెండు వైపుల కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిని పాలుచున్న ప్రజాదరణ యెంతో హుందాగాను, రాజకీయంగాను, వున్నత స్థాయిలోను వుంది.

నియోజకవర్గ ప్రజలు ఈ రెండు ప్రధాన అభ్యర్థుల వ్యక్తిత్వాన్ని గ్రహిస్తున్నారు. ఇవి యెన్నికల పరిణామంపై తప్పక ప్రభావాన్ని ఎడవేస్తుందని సర్వత్రా వెల్లడి అవుతున్నది.

అత్యవసర నిధి ఏర్పాటు ప్రతిపాదన

ఐ. రా. స. సభ్య దేశాలు సుముఖంగా వున్నాయని శ్రీ స్వరణ్‌సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

మూడవసారి పెరిగిన కారణంగా వర్తమాన దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అత్యవసర నిధి ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనపట్ల ఐరాస సభ్య దేశాలు సుముఖత వ్యక్తం చేశాయని విదేశాంగ మంత్రి స్వరణ్‌సింగ్ నేడిక్కడ తెలిపారు.

ఐరాస జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో పాల్గొని ఆయన నేడే స్వదేశం తిరిగి వచ్చారు.

మూడవ ఉత్పత్తిదేశే కొన్ని ధనిక దేశాలు ఆ ప్రతిపాదనను వ్యతిరేకించినమాట వాస్తవమే అయినా, మొత్తంమీద ఐ. రా. స. లో ఆ ప్రతిపాదనపట్ల ఏకాభిప్రాయం వ్యక్తమైందని ఆయన ఢిల్లీ విమానాశ్రయంలో విలేకరులతో అన్నారు.

భారతదేశం కూడా ఆ ప్రతిపాదనపట్ల సుముఖత వ్యక్తంచేస్తుందని తెలిపారు.

ఐ. రా. స. నాయకత్వాన అన్నివర్గాలవారు సంస్కరణ కావల్సిన విషయాన్ని అన్ని దేశాలు గుర్తించాయి. అయితే వర్తమాన దేశాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కృతికి కొన్ని సాధారణ సూత్రాలను అవలంబించడానికి, కార్యాచరణను రూపొందించడానికి ఐ. రా. స. పేదిక ఉపకరిస్తుందన్న విషయంపట్ల అన్ని దేశాలూ ఏకీభావం వ్యక్తం చేశాయని శ్రీ సింగ్ అన్నారు.

ప్రపంచ ఆర్థిక పరిస్థితిపై ఇంత విపులంగా ఐ. రా. స. జనరల్ అసెంబ్లీ చర్చించడం బహుశా మొదటిసారి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను సంస్కరించడానికి ఏవో కొన్ని చర్యలు తీసుకోక తప్పదన్న అవగాహనకు ప్రపంచ దేశాలు వచ్చాయన్నారు.

త్వరలో బంగాదేశ్‌కు ఐ. రా. స. సభ్యత్వం

వచ్చే జనరల్ అసెంబ్లీ సమావేశం సందర్భంగా బంగ్లాదేశ్‌కు ఐ. రా. స. సభ్యత్వం లభించవచ్చునని శ్రీ స్వరణ్‌సింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు

ఢిల్లీ త్రైపాక్షిక ఒప్పందం మూలంగా ఐ. రా. స. లో బంగ్లాదేశ్ ప్రవేశానికి అవరోధాలు తొలగిపోయాయని, త్రైపాక్షిక సమావేశాన్ని యావత్ప్రపంచం హర్షించిందని శ్రీస్వరణ్ సింగ్ అన్నారు.

కొన్ని కారణాలవల్ల ఐ.రా.స. ప్రత్యేక సమావేశం రాజకీయ సమస్యలను చర్చించలేని మాట నిజమే అయినా త్రైపాక్షిక ఒప్పందాన్ని మొత్తానికి అన్నిదేశాలు హర్షించాయన్నారు.

నిరవధిక సమ్మెకు హరియానా విద్యుత్ ఉద్యోగుల నిర్ణయం

చండీఘర్, ఏప్రిల్ 24

నేటి అర్ధరాత్రి నుండి నిరవధిక సమ్మె ప్రారంభించాలని హరియానా రాష్ట్ర విద్యుత్ బోర్డు ఉద్యోగుల యూనియన్ తన యూనిట్లన్నింటికి ఆదేశించింది

ఉద్యోగుల సమ్మె పట్ల వ్యతిరేకమైన దిగా ప్రకటించాలని రాష్ట్ర విద్యుత్‌బోర్డు నిర్ణయించింది.

రాజ్యసభ ఉపాధ్యక్ష పదవి

ప్రతిపక్షాల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

ప్రతిపక్షానికి చెందిన వ్యక్తిని రాజ్యసభ ఉపాధ్యక్షునిగా నియమించాలని కొన్ని ప్రతిపక్ష పార్టీలు నేడిక్కడ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశాయి.

రాజ్యసభ ఉపాధ్యక్షుని ఎన్నిక ఈనెల 28 వ తేదీ జరుగుతుంది. నామినేషన్ల దాఖలుకు రేపు చివరిరోజు.

శ్రీ గౌరి మురహరి రాజ్యసభ సభ్యత్వ పదవీకాలం ఈ నెల 2 వ తేదీతో ముగియటంతో ఈ ఎన్నిక అవసరమైంది. శ్రీ మురహరి కాంగ్రెస్ అభ్యర్థిగా తిరిగి రాజ్యసభకు ఎన్నికైన విషయం పాఠకులకు తెలిసిందే. ఉపాధ్యక్ష పదవికి శ్రీ మురహరి పేరును కాంగ్రెస్ తిరిగి ప్రతిపాదించ వచ్చని

డి. యం. కె, జనసంఘ్, సిండికేట్, స్వతంత్ర, సి. కె. డి. యస్. యస్. ఏ, మార్క్సిస్టు, సోషలిస్టు, ముస్లిమ్‌లీగ్‌కు చెందిన నాయకులు పై ప్రకటనపై సంతకాలు చేశారు.

గతంలో శ్రీ మురహరిని ఉపాధ్యక్షునిగా ఎన్నుకున్నప్పుడు ఆయన ప్రతిపక్షంలో వున్నారు ఏకగ్రీవంగా ఈ ఎన్నిక జరిగేట్లు చూసేందుకుగాను ప్రతిపక్షాలతో ప్రభుత్వం చర్చలు జరపాలి అని వారు ఆ ప్రకటనలో కోరారు.

భారత, ఈజిప్టులకు అమెరికా సాయం?

వాషింగ్టన్, ఏప్రిల్ 23

విదేశ సహాయ కార్యక్రమాల క్రింద భారత, ఈజిప్టులకు సహాయం అందచేయడానికి ఉద్దేశించిన తీర్మానాన్ని అమోదించవలసిందిగా అమెరికా అధ్యక్షుడు నిక్సన్ రేపు పార్లమెంటును కోరుతారని తెలుస్తున్నది.

ఆ రెండు దేశాలకు ఎంత సహాయం అందచేసేది అధికారులు వెల్లడించలేదు.

అనిత థియేటర్లలోను 27-4-74 నుండి అడ్వాన్సు బుకింగ్ జరుగుతుంది

విశాలాంధ్ర

1974 ఏప్రిల్ 25 గురువారం

వెనుకబడిన ప్రాంతాల్లో పారిశ్రామికాభివృద్ధి

పెట్టుబడిదారీ వ్యవస్థలో ప్రాంతీయ అసమానతలు కొనసాగడం ఆ వ్యవస్థ సాధారణ లక్షణం. తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు మూటగట్టుకొనేందుకు అవసరమైన వసతుల్ని చోట్లకే పెట్టుబడులు ప్రవహిస్తుంటాయి. ప్రభుత్వం అవలంబిస్తున్న పెట్టుబడిదారీ అభివృద్ధి పంథా ఫలితంగా ఈ పరిణామం మన దేశంలో కొట్టొచ్చినట్లు కనబడుతూంది. చారిత్రక కారణాలవల్ల పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లోనే కొత్త పరిశ్రమలు కూడా నెలకొనడంవల్ల కేంద్రీకరణ అంతకంతకు ఎక్కువవుతూనే వుంది. వెనుకబడిన రాష్ట్రాల్లో పారిశ్రామికీకరణ కూడా అంతంత మాత్రంగానే వుంది. ఈ అసమానాభివృద్ధి, కేంద్రీకరణవల్ల రాష్ట్రాలమధ్య అంతరాలేకాక ఒక రాష్ట్రంలోనే వివిధ ప్రాంతాలమధ్య యిప్పటికే వున్న అసమానతలు తీవ్రతరమై ప్రాంతీయ ఘర్షణలకు, ఉద్యమాలకు దారి తీస్తున్నది. ఏదోఒక మోతాదులో ఈ సమస్య ప్రతి రాష్ట్రంలోనూ ఎప్పటికప్పుడు ఏదోఒక రూపంలో ఎదురవుతూనే వుంది.

ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు పరిశ్రమల వికేంద్రీకరణ అవసరమని ప్రభుత్వమూ, ప్రణాళికా సంఘమూ అధికారిక పత్రాల్లోనూ, ప్రకటనల్లోనూ, అనేకసార్లు పేర్కొనడం జరిగింది. ప్రభుత్వ రంగ పరిశ్రమల ఏర్పాటు విషయంలో కేంద్రం, రాష్ట్రాలు కొంతలో కొంత యిటీవల ఈ వికేంద్రీకరణ సూత్రాన్ని పాటిస్తూనేవున్నా పారిశ్రామిక రంగంలో మన దేశంలో యిప్పటికీ ప్రముఖ స్థానంలోవున్న ప్రైవేటు రంగం మాత్రం 'గిట్టుబాటు' సూత్రమే గీటురాయిగా వ్యవహరిస్తున్నది. నాల్గవ ప్రణాళికలో ప్రాంతీయాభివృద్ధి ప్రయోజనాలను, అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని కొత్త పరిశ్రమల ఏర్పాటుకు ప్రాధాన్యం యివ్వాలని స్పష్టంగా నిర్దేశించబడింది. అయినా బడా పరిశ్రమాధిపతులు, గుత్త పెట్టుబడిదార్లు ప్రణాళికా లక్ష్యాల్ని త్రోసి రాజని వ్యవహరిస్తుంటే ప్రభుత్వం పూరుకోవడమేకాదు, పైగా వారికి హాయపడే పద్ధతిలో పారిశ్రామిక లైసెన్సింగ్ విధానాలను అమలు పరుస్తున్నది. వెనుకబడిన ప్రాంతాలకు గుత్త పెట్టుబడులను ఆకర్షించే పేరిట బడా పరిశ్రమాధిపతులకు లైసెన్సులు, అనుమతి పత్రాలను మంజూరు చేయడంలోనేమి, పెట్టుబడులు సమకూర్చడంలోనేమి, పన్నుల విషయంలోనేమి, ముడి సరుకుల సరఫరా, యంత్రాల దిగుమతులలోనేమి అనేక సౌకర్యాలు, రాయితీలు కలుగజేసే విధానం చేబట్టింది. ఈ సంవత్సరం బడ్జెట్‌లో కూడా వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలకు ప్రత్యేక పన్నుల విషయంలో యిచ్చిన రాయితీలు కొనసాగించడం జరిగింది. కాని పెట్టుబడిదార్లను బుజ్జగించి వెనుకబడిన ప్రాంతాల పారిశ్రామికాభివృద్ధి లక్ష్యాన్ని సాధించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొన్న చర్యలవలన ఆశించిన ఫలితాలు రాలేదన్న విషయం ప్రభుత్వ ప్రతినిధులు, శాఖలు చేస్తున్న ప్రకటనలనుబట్టే వెల్లడి అవుతున్నది.

1973 లో కేంద్ర ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు జారీచేసిన లైసెన్సుల్లో అధిక భాగం పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకే దక్కింది. 596 లైసెన్సులలో 171 (29%) మహారాష్ట్రకే లభించాయి. గుజరాత్, తమిళనాడు, కర్నాటక, పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్ తర్వాత వచ్చాయి. ఈ ఆరు రాష్ట్రాలకుకలిపి మొత్తం 72 శాతానికిపైగా కొత్త పరిశ్రమలకు లైసెన్సులు లభించాయంటే పరిస్థితి ఎలావుందో అర్థం చేసుకోవచ్చు. తమ లాభాలుతప్ప వెనుకబడిన ప్రాంతాల ప్రయోజనాలు కాని, జాతీయ ప్రయోజనాలుకాని పట్టని పెట్టుబడిదారీ వర్గాన్ని జోకొట్టే విధానాలకు స్వస్తిచెప్పి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాంతీయాభివృద్ధికి తోడ్పడే చర్యలు చేపట్టడం అవసరం.

రు.90వేలఆహార ధాన్యాలస్వాధీనం

నీడుగురి అరెస్టు

హైదరాబాద్, ఏప్రిల్ 23

రాష్ట్రంలో గత వారం విహారాలదాడుల వల్ల సు. 90 వేల విలువగల ఆహారధాన్యాలు పట్టుబడ్డాయి, నీడుగురు అరెస్టయ్యారు.

గుంటూరు, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో జరిగిన సంయుక్త దాడులలో 410 క్వింటాళ్ల బియ్యం, 127 క్వింటాళ్ల జొన్న 10,700 లీటర్ల కిరోసిన్ స్వాధీనం చేసుకున్నారు. తక్కువ ధరకు ఆహార ధాన్యాలు కిరోసిన్ ఉండవని మోసగించి సేకరించిన నలుగురిని నెల్లూరు కృష్ణాలలో తప్పనిసరిగా విమింట్ దాచిన ముగ్గురిని అరెస్టు చేశారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో మిల్లర్లపై వస్తే విస్తు 12 బస్తాల బియ్యాన్ని కర్నూలుకు చేరవేస్తున్న మూడు బస్సును విహారాల స్వాధీనం చేసుకుంది. నలుగురినిఅరెస్టు చేసి కేసులు పెట్టింది.

అర్జనైజర్ పత్రికపై హక్కుల తీర్మానం

లోక్‌సభలో

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

ఢిల్లీ నుండి వెలువడే ఆర్గనైజర్ వారపత్రికపై నేడు లోక్‌సభలో కాంగ్రెస్ సభ్యులు శ్రీ జె. వి. కృష్ణమూర్తి సభా హక్కుల తీర్మానాన్ని ప్రతిపాదించారు.

సభా సాంప్రదాయాల మేరకు తత్పత్రికా సంపాదకుని వ్యాఖ్యలు వచ్చిన అనంతరం ఈ తీర్మానంపై తన రూలింగ్ ఇవ్వగలనని స్పీకరు తెలిపారు.

ఈ పత్రిక ఏప్రిల్ 20 వ తేదీ సంచికలో ప్రచురించిన వార్త తనను, మరో యిద్దరు సభ్యులు శ్రీ కేశభాషత్, శ్రీ వసంత్ పాల్ కపూర్‌ల ప్రతిష్ఠను భంగం కలిగించేదిగా వున్నదని శ్రీ ఉన్ని కృష్ణన్ అన్నారు.

కమ్యూనిస్ట్, కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులకు జనసంఘ్ పథకం

సాక్ష్యాధారాలతో రాజ్యసభలో శ్రీ ఇంద్రదీప్‌సిన్హా వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

బీహార్‌లో కమ్యూనిస్టు, కాంగ్రెసు కార్యకర్తలపై దాడులు సాగించాలని జనసంఘ్ నాయకుడు తన మిత్రుడికి రాసిన లేఖ ఫోటో స్టాట్‌ను హోంమంత్రికి అందజేయాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఇంద్రదీప్ సిన్హాకు రాజ్యసభ ఉపాధ్యక్షుడు శ్రీమతి పూర్ణ బి ముఖర్జీ నేడు తెలిపారు.

కమ్యూనిస్టు, కాంగ్రెసు కార్యకర్తలను "చుట్టుముట్టి ఘెరావ్ జరిపి, రాళ్ళుదుష్వాళ్ళతో తరిమివెట్టాలి" అని రాయబడిన ఆ లేఖ ఫోటోను సభముందుంచేందుకు శ్రీ ఇంద్రదీప్‌సిన్హా, శ్రీ మూపనీలగుప్తా అంతకుముందు యిచ్చారు.

ఫోటోస్టాట్‌లో జనసంఘ్ నాయకుడి సంతకం లేదనీ, పైగా అది పత్రమైనదని దుబలయ్యేపరకూ సభకు సమర్పించాడని శ్రీ పేజావర్ (జన) అభ్యంతరం చెప్పారు.

ఆ ఫోటోను తాము అనుమతించలేదని ఉపాధ్యక్షులు తెలిపారు. అంతటే హింసాకాండను రెచ్చగొట్టే అంశాలు అందులో ఉన్నాయిగనక దాన్ని హోంమంత్రికి ఇవ్వాలని శ్రీమతి పూర్ణబీముఖర్జీ తెలిపారు.

బీహార్ పరిస్థితిపై ప్రత్యేక చర్చ సందర్భంగా నేడు లోక్‌సభలో అగ్రహోపేతంతో వాదించారు. తన్నుప్రారంభించిన శ్రీ రాజ్‌నారాయణ్ కమ్యూనిస్టుపార్టీపై తీవ్రంగా దాడి చేశారు. కొద్దిక్షణాలైన శ్రీ మూపనీలగుప్తా అయనను అడ్డుకున్నారు.

పాట్నాలో "పిర్జిలైట్" భవనాన్ని కమ్యూనిస్టులు, గవాస్కర్ గూండాలు తగలబెట్టారని రాజ్‌నారాయణ్ అన్నారు. ఇదంతా "నాన్సెన్స్" అని మూపనీ సమాధానమిచ్చారు.

"మాకు దహనాలపై నమ్మకంలేదు. ప్రత్యక్ష కార్యాచరణను ఏర్పరిస్తాం" అన్నారు. శాసనసభకు వెళ్ళిన గుంపు లేనిర్పిలైట్‌కి నిప్పంటించాయన్నారు విద్యార్థి పరిషత్, నిండికేట్ యువజన కాంగ్రెస్, ఎస్. ఎస్. పి. ఆ ప్రదేశాన్ని కమ్యూనిస్టు మితవాద పార్టీలే తగలబెట్టాయని కమ్యూనిస్టు సభ్యులు స్పష్టం చేశారు.

అధికధరలు, అత్యవసర సరకుల కొరత వల్ల రాష్ట్ర ప్రజల్లో అసంతృప్తి వుందని అందరూ అంగీకరించారు. అయితే తీవ్రస్థాయిలో అల్లర్లకు కారణాలపై వివాదం జరిగింది.

ప్రజలదాడులను, అసంతృప్తినిమితవాద అభివృద్ధి విరోధకపార్టీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నాయనికమ్యూనిస్టు, కాంగ్రెస్‌నాయకులన్నారు. "ఒక మిలియనీర్" (రైల్వే మంత్రి ఎల్. ఎన్. మిశ్రా మిలియనీర్) పాలనకు యన్నారు, అవినీతి బీహార్‌లో ఇబ్బందులకు మూల కారణమని రాజ్ నారాయణ్ విమర్శించారు. రైల్వే మంత్రి మిశ్రా ఇక్కడి రూపాయిర్చిదుర్చిన దోపిడీ చేశారని రాజ్‌నారాయణ్ అన్నారు. బీహారు పరిస్థితిలో జయప్రకాష్ నారాయణ్ వీరోచితంగా పిలిచారనీ, గయూరి మంత్రివర్గం పోయేవరకూ విద్యార్థుల ఆందోళన కొనసాగించాలని కోరారు.

రాజ్‌నారాయణ్ దుస్థితి

బీహార్ పరిస్థితి మెరుగు పరిచడానికి రాజ్‌నారాయణ్ కనీసం ఒక్క విధ్వంసకర సూచన అయినా చేయలేదని శ్రీ డి. పి. సింగ్ (కాం) అన్నారు. తనరాజకీయ జీవితంలోని పైపల్యాలవల్ల అసంతృప్తి చెందిన రాజ్‌నారాయణ్ అధికారపార్టీపై అన్నీ దుష్ప్రచారమని చూస్తున్నారన్నారు.

బీహార్ శాసనసభను వెంటనే సమావేశపరచాలని శ్రీ ఇంద్రదీప్ సిన్హా డిమాండ్ చేశారు. అదికీలకమైన మంత్రుల అప్పీ నర్యతీసుకోవాలన్నారు. రాష్ట్ర ఆహార అవసరాలకు కేంద్ర తీర్మాన్ని ఉందని సిన్హా చెప్పారు.

జయప్రకాష్‌కు గోరే ఆహ్వానం

శాసనసభరద్దు, ముఖ్యమంత్రి గుజ్రాల్ విమర్శలు అని వారు మొదలే అన్నారు. శ్రీ జయప్రకాష్ నారాయణ్ రాష్ట్రపతిని స్వీకరించారని, రాష్ట్రంలో "శూన్యాన్ని" అలాగే వదిలిపెట్టారని శ్రీ ఎస్. ఆర్. గోరే (సి. ఎస్. పి) అన్నారు.

రాష్ట్రంలో అనేకసార్లు కాల్పులుసాగించిన తంటలు అయిన అధికార పార్టీని ఎదుర్కొంటారు.

బీహార్‌ను పోలీసు రాజ్యంగా మార్చడమే గాక ప్రజల్ని అణచివేతకు గురిచేస్తున్న అధికార పార్టీని శ్రీ మనోరంజన్‌రాయ్ (మార్క్సిస్టు) సమర్థించారు.

జనసంఘ్ పాలిస్తున్న విధానాలను దేశం సహించలేదని శ్రీ నీలాంబేకర (కాం) అన్నారు. బీహార్ దుస్థితికి మితవాదపార్టీలే కారణమని చెప్పారు.

హోం మంత్రి సమాధానం

కిష్టపరుగాలున్న ప్రస్తుత ఆర్థిక రాజకీయ పరిస్థితికి పరిష్కారం కనుగొనేందుకు అధికారపార్టీ, ప్రతిపక్షాలు కనీసకార్యక్రమం ప్రాతిపదికగా సహకరించాలని వారన్నారు.

నాలుగు గంటలపాటుజరిగిన చర్చకుసమాధానమిస్తూ పరస్పర నిందా రోపణలవల్ల ప్రయోజనం లేదన్నారు.

పాఠశాల విద్యార్థులను హింసాకాండకు రెచ్చగొడుతున్న పార్టీలు దేశానికెంతో నష్టం చేస్తున్నాయి. 1942 లోనూ ఆ తర్వాతా స్వాతంత్ర్య పోరాటంలో విద్యార్థులు పాల్గొన్నారంటే అది వారి స్వాభావికాలకు వ్యతిరేకంగా జరిగింది. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది. ప్రజాతంత్ర పద్ధతు లున్నాయి అని చెప్పారు.

గాంధీజీ సూక్తులను రాజ్‌నారాయణ్ నెమ్మదిగా ప్రస్తావిస్తూ గాంధీజీధోరణకు విన్నంగా వస్తుంటే వారికి అయిన గురించి మాట్లాడే హక్కులేదన్నారు.

హేమలతా జాళిమిలు కార్మికుల విజయం

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, ఏప్రిల్ 23

రాష్ట్ర నాయకత్వము విధించిన ఇక్స్‌టైల్ కమిటీ నిర్ణయం కనుగుణంగా పెద కాకానిలో గల హేమలతా టెక్స్‌టైల్ మిల్లులో వేతనాల పెంపుదలపై నెలకొన్న ఒప్పందం, యజమానులు, కార్మిక సంఘం మధ్య కుదిరినది. 1973 డిశంబరు అయిలో ఈ మిల్లులో గరిష్ఠ వేతనం నెలకు రు. 245/- నుండి రు. 270 కు 1974 జనవరి ఒకటి నుండి యివ్వబడుతుందనీ, అనగా మద్రాసు తీపన వ్యయ సూచికననుసరించి, 840 పాయింట్లకు మించిన ప్రతి పాయింటుకు నెలకు 13 పైసల నుండి 22 పైసలకు పెంచబడుతుందనీ, తర్వాత ప్రతి సంవత్సరము మధ్యగా పాయింటుకు ఒక పైసా చొప్పున పెంచుతూ 4 సంవత్సరములు అనగా 1978 జనవరి ఒకటి నాటికి పాయింటుకు 26 పైసలకు యివ్వబడుతుందనీ యీ ఒప్పందం తేలుకో బడినది.

తమవాటున్ని నివిమయమూని ప్రకటనకు క్రింది విధముగా అయా సంవత్సరములలో వేతనములు పెరుగును . ఇవి కనుపరత్యంగలో పెరుగును.

1974లో రు. 18 నెలకు రు. 23/-పైగాను
1975 లో " " రు. 35/-. లు ,,
1976 లో " " రు. 45/-. లు ,,
1977 లో " " రు. 55/-. లు ,,
1978 లో " " రు. 65/-. లు ,,

వేతన కమిటీ సిఫారసులు ప్రకారము పెరగవలసిన వేతనములతో కలుపుకొన్నంలోనే జీవనవ్యయ సూచి కనుగుణంగా పాయింటు రేటు పెంచుపరకు ఇచ్చుట అన్యాయాలు అమలుజరపబడినది.

నందులో శెలవులు, తదితర స్థానిక సమస్యలను మరొక పాటి సమాచేశపై తర్వాత నిర్ణయించు కోవలెనని ఈ ఒప్పందంలో పేర్కొనబడినది.

ఈ తర్వాతలో యజమానుల తరపున యల్. యస్., పంతో (జనరల్ మేనేజరు) శ్రీ యం. కృష్ణారావు (మేనేజరు) శ్రీ యం. రామారావు (లేబర్ వెల్ఫేర్ ఆఫీసరు) గారలున్నూ, కార్మికుల తరపున జనరల్ కార్యదర్శి శ్రీ వి. గంగాధరరావు, అధ్యక్షులు శ్రీయుతులు పేర్ బాబ్, విన్నకోటవీరయ్య, కె. వీరాంజనేయులు, పి. తిరుపతిరావు, వీరంకెట్టి అప్పలస్వామి, ఇందర్ల మూడ (పేమయ్య, పెండెం హరినారాయణ మున్నగు వీరయ్య, టి. వి. బోమయాజులు, కె. వెంకట రెడ్డి పాల్గొన్నారు.

ధాన్యసేకరణ విధానం సడలింపు

కరుణానిధి ప్రకటన

మద్రాసు, ఏప్రిల్ 23

తమిళనాడుకు ధాన్యం, దాన్యం రవాణా ఆంక్షలను, ధాన్య సేకరణ విధానాన్ని తమిళనాడు ప్రభుత్వం నేడు సవరించింది.

దీనిపై ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి శాసనమండలిలో ఒక ప్రకటన చేస్తూ తంజావూరు, కన్యాకుమారి మినహా అన్ని జిల్లాలకు ధాన్యం రవాణా ఆంక్షలను తొలగిస్తున్నట్లు చెప్పారు.

అన్ని జిల్లాలలో వ్యాపారస్తులు ప్రభుత్వానికి చెల్లించ వలసిన లేవీ ధాన్యాన్ని 5 శాతం నుండి 15 శాతానికి తగ్గించడం జరుగుతుందన్నారు.

బీహార్‌లో మేం 3 కార్యాచరణ

వామపక్షపార్టీల నిర్ణయం

పాట్నా, ఏప్రిల్ 24

న్యూఢిల్లీలో ఏప్రిల్ 4, 5 తేదీలలో జరిగిన ఎనిమిది వామపక్ష పార్టీల సమావేశం యిచ్చిన పిలుపు మేరకు మే 3 వ తేదీన రాష్ట్ర వ్యాపితంగా అన్ని జిల్లాలు, పారిశ్రామిక కేంద్రాలలో శాంతియుతంగా ప్రదర్శనలు జరపాలని సభలకు జరపాలని కమ్యూనిస్టుపార్టీ, సోషలిస్టు పార్టీ, మార్క్సిస్టుపార్టీ, యస్. యు. సి ప్రతిపాదనలు నిర్ణయించారు.

ఏప్రిల్ 17 వ తేదీన వారు సమావేశమై పై విధంగా నిర్ణయించారు

ఢిల్లీ సమావేశం రూపొందించిన డిమాండ్ పత్రంలోని కొన్ని అంశాలపై భవిష్యత్‌లో విస్తృత ప్రాతిపదికగల ప్రజా ఉద్యమాన్ని నిర్మించగలమన్న ఆశాభావాన్ని సమావేశానికి హాజరైన ప్రతినిధులు వ్యక్తం చేశారు.

(పి. యస్. యస్.)

విజయనగరంలో బంద్ సన్నాహాలు

విజయనగరం, ఏప్రిల్ 24

విజయనగరంలో మేనెల 3 వ తేదీన "బంద్" జరుపడం చేయుటకు రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) లు యీ నెల 21 న సమావేశమై నిర్ణయం తీసుకున్నాయి.

ఇతర వామపక్ష పార్టీలను కూడా ఈ కార్యక్రమంలో కలసిరావలసిందిగా తగు చర్యలు తీసుకోవడమైనది.

"మే డే" కార్యక్రమాన్ని కూడా ఎ. ఐ. టి. యు. సి., సి. ఐ. టి. యు లు కలసి నగరంలో వున్న బ్యాంకు ఉద్యోగులను, తదితర కార్మిక సంఘములు వారిని సమీకరించి జయప్రదంగా నిర్వహించాలని కూడా అంగీకరించడమైనది.

(పి. వి)

బీహార్ మంత్రివర్గం తిరిగి విస్తరణ

ఉన్నతస్థాయి చర్చల అనంతరం నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

అసమ్మతి వర్గీయులు కనీసం నలుగురి చొప్పున మంత్రివర్గంలో చేర్చుకోవాలని కోరుతున్న విషయం పాలకులు విచారణ చేశారు. అలాగే తనను నిర్బంధపెడుతుండ మంత్రి వర్గ పునర్వ్యవస్థీకరణ జరగటంపై శ్రీ జగజీవన్‌రామ్ ఆగ్రహాన్ని ప్రకటించినవిషయం కూడ పాలకులకు విదితమే.

అవిస్తారవర్గం అసమతి తీసుకునేమంత్రి వర్గాన్ని శ్రీ గఫూర్ విస్తరిస్తారని శ్రీ శర్మ అన్నారు.

శ్రీ అబ్దుల్‌గఫూర్ యీరోజు మధ్యాహ్నంలోపల్లకు వచ్చిన తర్వాత కాంగ్రెస్ అధ్యక్షులతోనూ రైల్వేమంత్రి మిశ్రాతో కూడా చర్చించారు, శ్రీ మిశ్రాతో శ్రీశంకర దయాళ్‌శర్మకూడ ఉన్నారు.

వాయుతత్వ మార్పుపై విజ్ఞప్తి

రాష్ట్రం, పార్టీ ప్రయోజనాల దృష్ట్యా నాయకత్వంలో మార్పు జరగాలని బీహార్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సభ్యులు బహిరంగంగా కోరారు.

పార్టీలో శ్రీ నావల్ కిశోర్ సిన్హా, జయప్రకాష్‌నారాయణ్ నుండర్ పార్టీ నేత దేవనాథాహా రాజేంద్రనారాయణ్‌లు ఒక ప్రకటనచేస్తూ శ్రీ అబ్దుల్ గఫూర్ బిహార్ కాంగ్రెసు అధ్యక్షుడిగా వుండటానికి పై దోరణాలనిలేట్లయితే పార్టీ విశ్వాసాన్ని పొందాలని డిమాండ్ చేశారు.

రాజ్యసభ ఉపాధ్యక్షునిఎన్నిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

రాజ్యసభ నూతన ఉపాధ్యక్షుడిని ఏప్రిల్ 26 వ తేదీన ఎన్నుకుంటుంది.

ఎన్నికకు నిర్వహించవలసిన ప్రతిపాదించే అభ్యర్థి తేదీ ఏప్రిల్ 26.

తెనాలి మహాసభకు కూరగాయులవిశాళం

రేపేంద్రపాడు, ఏప్రిల్ 24

తెనాలిలో జరిగే అఖిలభారత వ్యవసాయ కార్మిక మహాసభకు అవసరమైన కూరగాయలు, తదితరమైన వాటిని యివ్వాలని రేపేంద్రపాడులో యీ రోజు జరిగిన ఎరియా కమ్యూనిస్టుపార్టీ జనరల్‌బాడీ సమావేశంలో నిర్ణయించారు.

పెద్దవడ్లపూడి గ్రామం నుండి 10బస్తాల వంకాయలు, 4 బస్తాల దొండకాయలు, 2 బస్తాల బిక్కుదురుకాయలు, 100 మామిడి కాయలు, 25 శేర్ల పిడుగు, 5 బస్తాల బియ్యం, నూతక్కి గ్రామంనుండి 5 బస్తాల వంకాయలు, 4 గంపల టమాటాలు, చిన్న వడ్లపూడి నుండి 2 బస్తాల వంకాయలు, 2 గంపల టమాటాలు, రేపేంద్రపాడునుండి 4 గేదెల అరటికాయలు: 5 బస్తాల బెల్లం యివ్వటం జరుగుతుందని సమావేశంలో ప్రకటించారు.

ఆకునూరంలో రంగారావుపై దాడి

పుయ్యూరు, ఏప్రిల్ 23

పుయ్యూరు శాసనసభ నియోజక వర్గం నుండి పోటీ చేస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ రంగారావుపై గత రాత్రి ఆకునూరులో కొందరు దాడి చేశారని యిక్కడి పోలీసు వర్గాలు తెలిపాయి

"లాంగుబాటుకాదు సర్దుబాటు"

గోధుమ టోకు వ్యాపారం స్వాధీనం

స్వస్తికి మంత్రి గణేష్ సమర్థన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

గోధుమ టోకు వ్యాపారం స్వాధీనానికి స్వస్తి చెప్పడమంటే దాన్యాములకు లొంగుబాటు కాదనీ, "పరిస్థితిలో వచ్చిన కొన్ని వాస్తవికతం" పరిశీలించి విధానంలో జరిగిన "సర్దుబాటు" అనీ అర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. ఆర్. గణేశ్ నేడు లోక్‌సభలో చెప్పారు.

గోధుమ టోకు వ్యాపారం విషయంలో ప్రభుత్వం దూస్వాములకు లొంగిపోయిందని శ్రీ దూపేష్, శ్రీ మాత్యూజార్జిలు చేసిన విమర్శను మంత్రి తిరస్కరించారు.

ప్రభుత్వ సంపత్తి వ్యవస్థ తన స్వంత ఏజన్సీలద్వారా వ్యాపారంపై లేవీ ద్వారా సాధ్యమైనంత ధాన్య సేకరణ జరపగలదన్నారు.

ఆహార ధాన్యాలు, పారిశ్రామిక, ముడి సరుకుల ధరల నిర్ణయంలో ప్రభుత్వవివానం వల్ల వివిమయిదార్లకు అన్యాయం జరుగుతోందని ప్రతిపక్షాలు, కాంగ్రెస్ సభ్యులు విమర్శించారు.

ప్రభుత్వ సంపత్తి విధానాన్ని విరోధించాలని తాను భావించడం లేదని మంత్రి అన్నారు. ఆహారధాన్యాలు ఇతర వంటల ధరల నిర్ణయంలో వ్యవసాయ ధరల కమిషన్‌వంటి నిపుణుల సంస్థల సిఫార్సులను ప్రభుత్వం మార్గదర్శకంగా తీసుకుంటోందన్నారు.

ప్రభుత్వ విధానాన్ని శ్రీ రాజ్‌నారాయణ్ (యస్. యస్. పి.) తీవ్రంగా విమర్శిస్తున్నప్పుడు కాంగ్రెసు సభ్యులనేక మంది అభ్యంతరాలు తెలిపారు.

అద్వానీ విజ్ఞప్తి

అస్సాంలో రాష్ట్రపతి ఎన్నికకు ముందే గుజరాత్ శాసన సభకు ఎన్నికలు జరిపేందుకు వీలుగా నియోజక వర్గాలను పరిమితం చేయడం ప్రాంతాలవారీ ప్రాతిపదికగల ప్రజా ఉద్యమాన్ని నిర్మించగలమన్న ఆశాభావాన్ని సమావేశానికి హాజరైన ప్రతినిధులు వ్యక్తం చేశారు.

(పి. యస్. యస్.)

నెవిన్ రాక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

భారతదేశంలో నాలుగు రోజులు పర్యటించేందుకు నేడిక్కడకు వచ్చిన బర్మా ప్రధాన మంత్రి జనరల్ నెవిన్‌కు ఘన స్వాగతం లభించింది.

పాలనిమాన్యాలయంలో రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి, మంత్రివర్గసభ్యులు, దౌత్యాధికారులు స్వాగతం చెప్పారు.

ఇస్లామాబాద్‌నుండి నెవిన్ ప్రయాణం చేస్తున్న విమానం పాలంలో దిగినవెంటనే 21 గన్ సాల్యూట్‌యివ్వబడింది. పై విశేషంగా నెవిన్‌ను స్వీకరించిన వెంటనే జనరల్ నెవిన్ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరితో కలసి రాష్ట్రపతి భవన్‌కు వెళ్ళారు.

చర్చలు ప్రారంభం

ఇక్కడకు వచ్చినవెంటనే జనరల్ నెవిన్ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలుసుకుని 15 నిమిషాలు చర్చించారు

ఆ తర్వాత ప్రధాని శ్రీమతి గాంధీతో 45 నిమిషాలపాటు నెవిన్‌తో చర్చలు జరిపారు.

ఉపఖండంలో నెలకొన్న పరిణామాలు, ద్విపక్ష సంబంధాలపై అభిప్రాయాలను తెలియచేసుకున్నట్లు తెలుస్తున్నది.

రైతులకువ్యవసాయావసర వస్తువుల సరఫరా

లోక్‌సభలో పలువురి సభ్యుల డిమాండ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

వ్యవసాయ ఉత్పత్తిని పెంపుచేసేందుకు వీలుగా రైతులకు అత్యవసర వస్తువులను, వ్యవసాయావసర వస్తువులను (పటుత్వం సరఫరా చేయాలని నేడు లోక్‌సభలో పలువురు సభ్యులు డిమాండ్ చేశారు.

వ్యవసాయ మంత్రిత్వశాఖ వస్తువులపై నేడు తిరిగి కొనసాగిన చర్చలో పాల్గొంటూ వారు పైవిధంగా కోరారు.

మూడు గోదుమ విధానం విఫలమవటం కారణమేనన్న అనుమానాన్ని కాంగ్రెస్ సభ్యులు శ్రీ కనాన్‌సింగ్ వ్యక్తంచేశారు. 50 శాతం ధాన్యాన్ని లోకు వ్యాపారులు అమ్మటాన్ని అనుమతించండం కారణంగా రైతులకే అమ్ముకునే అవకాశం కల్పించాలన్నారు. వ్యవసాయ రంగంలో సమస్యలు పరిష్కరించి విద్యుదీకరణ జరపాలని కోరారు.

రైతులకు వ్యవసాయావసర వస్తువులను సరఫరా చేసేందుకు యు. పి. ప్రభుత్వం చేపట్టిన పథకాన్ని బ్యాంకులు వ్యతిరేకించటాన్ని శ్రీ రామచంద్రవికల్ (కాం) విమర్శించారు

వ్యవసాయదారులు బాగా సంపన్నులయ్యారని చెప్పటం సరికాదని, ఎక్కువమంది రైతులు అప్పులతో పతనమవుతున్నారని శ్రీ ముక్కాలాశెట్టి (కాం) అన్నారు.

భూములను సమానంగా పంచకోవటమే విలాస వస్తువుల ఉత్పత్తిని నిషేధించాలని శ్రీ స్వామి ప్రభ్యానంద (కాం) కోరారు. పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు గ్రామాలకు వెళ్ళి వ్యవసాయ ఎమర్జెన్సీలో పాల్గొనాలని అయన కోరారు.

ఆహార ఉత్పత్తికి సంబంధించినంతవరకు అందజేసిన లక్ష్యాలు తప్పకుండా తీర్చ పట్టించేవిగా వున్నవని శ్రీ కె. పి. హల్దార్ (మా) అన్నారు. తగ్గిన ఆహారధాన్యాల విక్రయాలపడిపోతూవుందని అయనన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో ఆహార పరిస్థితిని ప్రస్తావిస్తూ, గ్రామీణ ప్రాంతాలలో పంపిణీ యంత్రాంగం పూర్తిగా కూలిపోయిందని, పరిణామంగా ఆకలి చావులు సంభవిస్తున్నాయని శ్రీ హల్దార్ చెప్పారు

వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర అందేట్లు చూడాలని శ్రీ పి. ఆర్. మహర్ (కాం) కోరారు.

ప్రణాళిక అమలులో సంపాయితీల సహకారాన్ని రాష్ట్రాలు పొందే విధంగా రాజ్యాంగాన్ని సవరించాలని శ్రీ పి. యస్. భార్గవ (కాం) కోరారు.

పరిమయ వస్తువులలో పెద్దఎత్తున జరుగుతున్న కల్తీని అరికట్టేందుకు తగ్గట్టు తీసుకోవాలని శ్రీ లాల్జీయస్ (జన) కోరారు.

నిక్సన్‌కు విదేశ సంబంధాల కమిటీ విజ్ఞప్తి

దీగోగార్షియాపై

వాషింగ్టన్, ఏప్రిల్ 23

హిందూ మహాసముద్రంలోని దీగోగార్షియా దీవిలో పైనిక స్థావరం నిర్మించడానికి పార్లమెంట్ ఆమోదం పొందవలసిందిగా నిక్సన్‌కు విజ్ఞప్తి చేయాలని సెనెటర్లతో సర్వాధికార విదేశ సంబంధాల కమిటీ నిర్ణయించింది.

దీగోగార్షియాలో అమెరికా పైనికస్థావర నిర్మాణం అప్రజాతంత్రమని అయిదు పోటికి దారితీయవచ్చునని అమెరికా పార్లమెంటు సభ్యులు ఆందోళన చెందుతున్నారు.

వేమగిరిలంకలో

ఈ నెల 10 వ వేమగిరిలంకలో ఎక్సైజ్ వారు కడియపులంకలో కాస్టు ఫీల్డ్ లేబర్ కోఆపరేటివ్ సొసైటీపై దాడి చేసి రు. 32 వేల డ్యూటీ కిమ్మకుచేసే 632 చుట్టల అంక పుగాకు పట్టుకున్నారు.

(పి. వి.)

100 పాకలు దగ్ధం

రాజమండ్రిలో

రాజమండ్రి, ఏప్రిల్ 24

రాజమండ్రి మల్కరాయుడు పేటలో యీ నెల 22 వ తేదీ రాత్రి అగ్ని ప్రమాదం సంభవించి సుమారు 100 పాకలు కాలిపోయాయి.

ఈ యిండ్లలో వుంటున్న రెండువందల కుటుంబాలవారు కాయకష్టంచేసి, పాకలద్వారా అమ్ముకొని జీవించేవారు. సుమారు లక్ష రూ

100 రైల్వే యూనియన్లచే సమ్మె నోటీసులు జారీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

మే 8 వ తేదీ నుండి ప్రారంభించతలపెట్టిన నిరవధిక సమ్మెకు సంబంధించి దాదాపు అన్ని రైల్వే మండలాలలో వందకు పైగా రైల్వే ఉద్యోగ యూనియన్లు నేడు సమ్మె నోటీసును జారీ చేశాయి.

అయితే రైల్వే ఉద్యోగులు జరపతలపెట్టిన సమ్మె చట్టవిరుద్ధమైనదని అధికార ప్రతినిధి ప్రకటించాడు

ఈరోజు సాయంత్రం వరకు తేరుగిరి అపోసిషనేతన్లతోపాటు 10లక్షల మైగా రైల్వే యూనియన్లు 4 రోజుల సమ్మె నోటీసును జారీ చేశాయని రైల్వే ఉద్యోగుల పోరాట జాతీయ సమన్వయ కమిటి ప్రకటించింది.

ఇంటిగ్రల్‌కోచ్ ఫ్యాక్టరీ, చిత్తరంజన్ లోకోమోటివ్స్, డీజిల్ లోకోమోటివ్ వర్క్స్‌లు కూడ సమ్మె నోటీసులు జారీచేశాయి.

ఫెర్నాండెజ్ వివరణ

అయితే సమ్మె నోటీసులను పారిశ్రామిక వివాదచట్టంక్రింద జారీచేయటం ఇదివరిగిందని, అందువల్ల పారిశ్రామిక వివాద నష్టాల రక్షణ నిమిత్తం జాతీయ కొట్టివేయలేని సమన్వయ కమిటి కన్వీనర్ శ్రీ జార్జి ఫెర్నాండెజ్ అన్నాడు.

రైల్వే డిప్యూటి మంత్రి శ్రీ మహమ్మద్ షఫీఖురేషి లేనందువల్ల సంప్రతింపులను కొనసాగించలేకపోయిందని రైల్వేమంత్రి చేసిన విజ్ఞప్తికి అనుకూల సమాధానం రాకపోవటం వల్ల శ్రీ ఫెర్నాండెజ్ విచారాన్ని వ్యక్తం చేశారు.

వరిష్కార సాధనలో ఒక్క నిమిషం కూడ వృథా చేయవద్దని రైల్వే మంత్రికి విజ్ఞప్తి చేస్తున్నాను అని అన్నారు.

రైల్వేమంత్రి అహంకారంగా హామీలిచ్చి నవ్వటికి యూనియన్ నాయకులను అరెస్టు చేయటం కొనసాగుతున్నదని శ్రీ ఫెర్నాండెజ్ విమర్శించారు.

అరెస్టులను నిలుపుచేయకుండా, అరెస్టు చేసిన వారిని విడుదల చేయకుండా న్యాయ పక్షంలో సంప్రతింపులు కొనసాగించటం కష్టం కావచ్చునన్నారు.

దక్షిణ మధ్య రైల్వేలో

దక్షిణ మధ్య రైల్వేలో 7 ఉద్యోగ సంఘాలు యీరోజు హైదరాబాద్‌లో జనరల్ సెక్రటరీ శ్రీ కారేటి సమ్మె నోటీసు అను జారీచేశాయి.

రైల్వే ఉద్యోగులు తమ కుటుంబాలతో రైల్వే నిలయంవద్ద అంతకుముందు ప్రదర్శన చేశారు.

ప్రదర్శనలో యూనియన్ల నాయకులు ప్రసంగించారు.

సమ్మె నోటీసు లిచ్చిన యూనియన్లలో దక్షిణ మధ్య రైల్వే వర్కర్స్ యూనియన్, మజ్దూర్ యూనియన్, ఎంప్లాయీస్ యూనియన్, ఎంప్లాయీస్ కాన్ఫెడరేషన్, కార్మిక సంఘ్, లోకో రన్నింగ్ సిబ్బంది అసోసియేషన్, టెక్నికల్ సూపర్వైజర్ల అసోసియేషన్ వున్నాయి.

రాజకీయ వ్యవహారాల కమిటి చర్చ

రైల్వే ఉద్యోగులసమ్మె హెచ్చరికపై కేంద్ర మంత్రివర్గం రాజకీయ వ్యవహారాల కమిటి నేడు చర్చించింది

రైల్వేమంత్రి శ్రీ యల్. యన్. మిశ్రా ప్రత్యేక ఆహ్వానితునిగా ప్రధానికి హాజరై ఉద్యోగులతో జరుపుతున్న చర్చల పురోగతిని వివరించాడు.

డాంగే విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

సంప్రతింపులను జాబితాపేస్తూ రైల్వే ఉద్యోగుల కోర్కెలపై ప్రభుత్వం అమానుషమైన ఎటిటియూడ్ ప్రదర్శించిందని కార్యదర్శి శ్రీయస్.ఎ. డాంగే అసంతృప్తి ప్రకటించాడు.

డాంగే నేడొక పత్రికా ప్రకటన చేశారు. "రైల్వే ఉద్యోగుల కోర్కెలపై తర్కించి 27 వ తేదీకి జాబితాపర్చాయనే నిత్యక జాప్యతనుచూసి ఆశ్చర్యపోయాను. రైల్వేశాఖ డిప్యూటిమంత్రి మహమ్మద్ షఫీఖురేషి. ఆయన కుటుంబంలో సంభవించిన విపత్తువల్ల తర్కించు కొనసాగించలేక పోవటంపట్ల సానుభూతిని తెలియచేయగలం".

ఆవసరమైతే కార్మిక మంత్రి రైల్వే బోర్డు వహాయంతో రైల్వేమంత్రి స్వయంగా సంప్రతింపులను కొనసాగించవచ్చును.

తమ కిష్టమొచ్చిన లేక గుర్తించిన యూనియన్ ఒకరిద్దరు నాయకులతో చర్చిస్తూ మా ఆమోదంకూడా అడిగినట్లు రైల్వేబోర్డు లేక మంత్రిత్వశాఖ బాధించడాన్ని నేను ఆమోదించం. ఇదే విధానాన్ని కొనసాగిస్తే ఎ.ఐ.టి.యు.సి ఐ ఆర్.డబ్ల్యూయస్.లు తమ యిష్టమొచ్చిన విధంగా వ్యవహరించే స్వేచ్ఛ వుంటుంది. మే 8వ తేదీ సమ్మెకు సంబంధించి మా యూనియన్లు అన్ని సమ్మె నోటీసును జారీ చేశాయి ఎరిస్తికి వాస్తవాలను అధికారులు గుర్తించి విధంగా చేసేందుకు యిప్పటికిముందే కార్మికులు సభలు, ప్రదర్శనలు నిర్వహించాలి.

ఆందోళన నిర్వహణ పద్ధతులు సరిదిద్దించి ఆదేశాలను మా యూనియన్లకు వర్క్‌షాప్‌లో తెలియ చేయటం జరిగింది పోరాటాన్ని తప్పుతోవ పట్టించే అవకాశాన్ని అవాదన శక్తులకు కల్పించరాదని వర్క్‌షాప్‌లో యూనియన్లను ఆదేశించటం జరిగింది.

చెరకు రైతులకు బకాయిల చెల్లింపు గడువు తగ్గింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

కనస్పతి పరిశ్రమలో పూర్తి శక్తి విని యోగంతో దుర్వినియోగం జరగకుండా నిరోధించేందుకు తర్కించి తీసుకునే నిర్ణయాన్ని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని వ్యవసాయశాఖ స్టేట్‌మంత్రి శ్రీ వి. ఏ. మౌర్య నేడు రాజ్యసభలో చెప్పారు.

వ్యవసాయశాఖ బడ్జెట్ పద్దుల తర్కలో జోక్యం చేసుకుంటూ చేసిన ఉత్పత్తిదార్లకు సంబంధించిన పాక్టరీల యజమానులు బకాయిలు చెల్లించే వ్యవధి 15 రోజులనుండి 7 రోజులకు తగ్గించే విషయాన్నికూడ పరిశీలిస్తున్నట్లు చెప్పారు.

ఫ్యాక్టరీల యజమానులు రైతులకు చెల్లించవలసిన బకాయిలు రు. 53 కోట్ల వరకు వున్నాయన్నారు.

తర్కలో పాల్గొన్న కమ్యూనిస్టు సభ్యులు శ్రీమతి భర్తరతంకమ్మన్ మాట్లాడుతూ బోకు వ్యాపారుల దయా దాక్షిణ్యాలను వదిలివేసిన ప్రభుత్వ విధానాన్ని విశదంగా విమర్శించారు. చిన్న ఎక్కువపోకడల్లాంటి కల్పించాలని డిమాండ్ చేశారు,

మెట్టసాగుకు ప్రోత్సాహం కల్పించాలని కాంగ్రెసు సభ్యుడు శ్రీ అంకిరెడ్డి ప్రసాదరావు అన్నాడు.

ఘనపురం బ్లాకులో కూలిదండు పాదయాత్ర దళ ప్రచారం

వరంగల్, ఏప్రిల్ 24

వరంగల్‌జిల్లా ఘనపురం బ్లాక్‌లో 10 గ్రామాలలో యీ నెల 15, 16 తేదీలలో అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘ మహాసభ ప్రాముఖ్యతను తెలిపిందు పాదయాత్ర దళం ప్రచారం చేసింది.

ఈ దళం బ్లాక్ వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ నాయక్ శ్వాస గూడూరు, తమ్మడపల్లి, సూరారం, గోపాలపురం, కావల్లి తదితర గ్రామాలలో తిరిగింది, భూమికోసం, పాంపిక న్యాయంకోసం నినదిస్తూ అత్యంత ఉత్సాహపూరితంగా మహాసభ జయప్రదానికి ప్రచార కార్యక్రమం సాగింది.

16 వ తేదీ రాత్రి కిష్టాపురం తండాలో బహిరంగసభ జరిగింది. సభలో జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎల్. వెంకట్రామయ్య, శ్రీ కె.రాజమల్లు, శ్రీ ఎం. మహబూబ్ ప్రసంగించారు.

గన్నవరంసమితి ఏరియాలో

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా తమ పల్లి వారిగూడెం గ్రామంలో శ్రీ మల్లేశమ్, శ్రీ గాలబ్‌ఖాన్ నాయకత్వాన 10మంది కూలిదండు పాదయాత్రా దళం యీ నెల 21న బయలుదేరి గ్రామాలలో అఖిలభారత వ్యవసాయకార్మిక మహాసభ జయప్రదానికి ప్రచారం చేసింది.

తమపల్లి వారిగూడెం, మాదలవారిగూడెం హుసేనపల్లి వారిగూడెం, ముస్తాబాద తదితర గ్రామాలలో కూలిరేట్లు, భూపంపకరణలతదితర సమస్యలపై పోరాటావశ్యకతనువివరిస్తూ దళ ప్రచారం సాగింది

వ్యవసాయ కార్మిక పేదలకు దళం వెళ్ళగా ఎంతో ఆప్యాయతతో ఆహ్వానం అభించింది.

సమితి ఏరియాలోని ప్రధాన గ్రామాన్నింటా 6 రోజులలో యీ కార్యక్రమం పూర్తి చేయాలని కృషిచేస్తున్నారు.

రాజేశ్వరరావు బహిరంగ సభ

ఒంగోలులో ఈ నెల 28న

ఒంగోలు, ఏప్రిల్ 24

ఈ నెల 28 సాయంత్రం ఆరుగంటలకు ఒంగోలులో కొండమీద దేవాలయంవద్ద కమ్యూనిస్టుపార్టీ బహిరంగసభ జరుగుతుంది.

సభలో భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ తరిమెల నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ తంగిరాల రాజేశ్వరరావు, ప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. యల్లమందారెడ్డి ప్రసంగిస్తారు. అదేరోజు మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా కమ్యూనిస్టుపార్టీ సభ్యుల, సానుభూతిపరుల జనరల్‌బాడీజరుగుతుంది.

తిరుపతి గ్రామంలో అగ్నిప్రమాదం

పెద్దాపురం, ఏప్రిల్ 24

పెద్దాపురం తాలూకా తిరుపతి గ్రామంలో యీ నెల 20 న అగ్ని ప్రమాదం సంభవించి మూడు జాటియాకు యిళ్ళతోపాటు పశువులు కాలిపోయింది.

పెద్దాపురం అగ్నిమాపకదళంవారు మండలను ఆర్పారు. అస్తి నష్టం రు. 2100 వుంటుంది.

పెద్దాపురం తహశీల్దారు శ్రీ కె తోగారావు ఎక్కువ నష్టం జరిగి ఏ విధమైన అస్తి లేని వంకా అన్నప్పటికి రు. 100 సహాయం చేశారు.

చావన్ కౌలాలంపూర్ చేరిక

కౌలాలంపూర్, ఏప్రిల్ 24

భారత ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చవన్ నిన్న కౌలాలంపూర్ చేరుకున్నారు.

పకటన

తూర్పుగోదావరిజిల్లా, పెద్దాపురంతాలూకా పెద్దాపురం గ్రామ కాపుస్తులు పగడాల జగన్నాథరావుగారి కుమార్తె సరసీంహారావు తెలియజేయునది:

నా భార్య అయిన సీతారత్నం అనే నేను తేది 19-6-72 వ తేదీ అర్ధరాత్రి ఇంటినుండి కొంత సొమ్ముతో పారిపోయింది. దర్శిలా విదారంగా వ్యభిచార వృత్తిలో వుంటూ స్థిర నివాసం లేకుండా వుంటున్నట్లు తెలిసినది. అందుచేత నేడు సీతారత్నం నాకు భార్యగా ఉండే హక్కు కోల్పోయినది. అమెపై లా ప్రకారం నేనుకూడ తీసుకొనగోరుచున్నాను. కనుక పత్రికా ప్రకటనద్వారా నా భార్య అయిన సీతారత్నంకు ఈ నోటీసు ఇవ్వడమైనది.

ఇట్లు-భర్త,

పగడాల నరసింహారావు వ్రాలు.

లెనిన్ - యెరిన రచనలు

(మొదటిభాగం)

ప్రగతి ప్రచురణలు. మాస్కో వెల: రు. 1-25

సామ్రాజ్యవాదయుగలక్షణాలను తగినట్లు, మార్క్సిజాన్ని సృజనాత్మకంగా అభివృద్ధి చేసిన మహానాయకుడు లెనిన్. మార్క్సిజం-లెనినిజం విడదీయ రాని ఏకైక సిద్ధాంతం. ఈ మహానాయకుని రచనల నుండి ముఖ్యమైన జ్ఞానాలను ఏరి, అయిదు భాగాలుగా ప్రగతి ప్రచురణాలయంవారు ప్రకటిస్తున్నారు. అందులో మొదటి భాగం ఇది.

ఇందులో సిద్ధాంత విభాగము, వ్యూహం, ఎత్తుగడలను చెందిన విభాగము, జాతుల స్వయం నిర్ణయహక్కుకు సంబంధించిన వివరణ-ఈ మూడు అంశాలూ ఉన్నాయి.

వర్తమాన ప్రపంచ పరిణామాలకు మార్గదర్శకమైన కరదీపిక మార్క్సిజం లెనినిజం. ఇదొక అంతర్జాతీయ సిద్ధాంతం. సిద్ధాంతం, రివిజనిజాల నుండి నిరంతరం కాపాడుకుంటూ తనకుతాను బదును పెట్టుకుంటూ నడవటమే పోగుపడుతున్న జాతీయ సిద్ధాంతం ఇది.

2. లెనిన్-గ్రామీణ పేదలకు

ప్రగతి ప్రచురణాలయం, మాస్కో వెల: 0-40

కార్మిక - రైతాంగ ఐక్యత జాతీయ ప్రజాతంత్ర విప్లవానికి ఇతము. రైతాంగ సహకారంతోనే, ముఖ్యంగా పేద రైతాంగ సహకారంతో రష్యన్ బోల్షివిక్కుల బోధనిస్తు విప్లవాన్ని జయప్రదం చేశారు. రైతాంగ అభివృద్ధి నిరోధకమని, వారిని శత్రుకూటమిలో చేర్చాలని వాదించిన ట్రాట్స్కీ దుష్ట సిద్ధాంతాన్ని విశదంగా విమర్శిస్తూ లెనిన్ వ్రాసిన అనేక గ్రంథాలలో ఇది ముఖ్యమైనది.

భారత రైతాంగ ప్రజాపీడకాన్ని, బూర్జువాపర్గ ప్రభావం నుండి తొలగించి, కార్మికవర్గమైత్రి పైపుగా మళ్ళించవలసిన కర్తవ్యాన్ని ఎదుర్కొంటున్న ప్రస్తుత రచనకు ఎంతో ప్రాముఖ్యమున్నది. ప్రతిరైతు కార్యకర్తకుతప్పక తప్పనిసరి.

3. చెహోవ్ కథలు

ప్రగతి ప్రచురణాలయం, మాస్కో వెల: రు. 2-75

1860 లో జన్మించి, 1903 లో అక్టోబరు విప్లవానికి 14 సంవత్సరముందే మరణించిన మహారచయిత చెహోవ్. ఆయన జీవించినసమయం జారుడు రష్యాలో లేదు. బహు ఆయన రచనలు అజరామరణాలు.

ఎమంటే చెహోవ్. సమకాలీన సమాజంలోని కుళ్ళును బలహీనతలను చిత్రించాడు నూతన సమాజాన్ని గురించి కలలుగన్నాడు.

"జీవన వాస్తవంగా ఎలా వున్నదీ మానవులకి చూపిస్తే అతను బాగు పడతాడు" అని చెహోవ్ విశ్వాసం

ఆయన తన ప్రత్యక్ష పరిశీలనను మాత్రమేకాక, భవిష్యత్తు యొక్క నిశ్శబ్ద పదధ్వనులను కూడా విన్నాడు.

చెహోవ్, పాఠకులకి విజ్ఞప్తులు, బోధనలు చేయడు. పాఠకులిరువురిపట్ల మీద విశ్వాసంతో ఆయన రచనలు సాగుతాయి. అదే ఆయన విశిష్టత. చెహోవ్ కథలలో ఆణిముత్యాలలాంటి తొమ్మిది కథలు ఇందులో ఉన్నాయి.

ఇందులో ఆఖరికథ, చెహోవ్ రాసిన ఆఖరు కథ (1903), పెండ్లికూతురు అను ఈ కథలో నవయౌవని విరాగి, విప్లవహంతో క్రుంగిపోయి, చిద్విలాసకరుడు పాత వ్యవస్థతో తెగతెంపులు చేసుకుని నూతన ప్రపంచంలోకి ప్రవేశిస్తుంది. నిరాశ మండి ఆశకు వయనిస్తుంది!

చెహోవ్ కథలన్నిటిలోని మౌలిక సందేశం అదే.

నేడే ఈ క్రింది చిరునామాకు వ్రాయండి :

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
ఏలూరురోడ్ - విజయవాడ-2
విశాలాంధ్ర బుక్ హౌస్
సుల్తాన్‌బజార్ - హైదరాబాద్

సుప్రీం కనస్ట్రక్షన్ కంపెనీ భాగస్వామి సుబ్బరామిరెడ్డి సాక్ష్యం : పేరుబొట్లపాలెం డీప్‌కట్ విచారణ

హైద్రాబాద్, ఏప్రిల్ 24

శ్రీ ఆనం వెంకటరెడ్డి (బ్రహ్మానందరెడ్డి) మంత్రివర్గంలో పౌర సరఫరాల మంత్రిగా తనకు సమ్మిళిత ఇందుకుంలేదని శ్రీ సుబ్బారామిరెడ్డి (సుప్రీం కనస్ట్రక్షన్ కంపెనీ భాగస్వామి) వ్యాయమూర్తి శ్రీ అల్లాడి కృష్ణస్వామి ఎకసభ్య విచారణ సంఘం ముందు నిన్న పేర్కొన్నారు.

ఇటీవల జరిగిన ఒకవివాహం మూలంగా ఆయనతో తనకు దూరపు బంధుత్వం ఏర్పడి వుండవచ్చు నన్నారు. 1962లోను తదుపరి పూర్తయిన పెంబనే, యస్ సి. సి. వ్యవహారాలను చూస్తూవచ్చానని అంతకుముందే తన పోకడలిచ్చిన కాంట్రాక్టు వ్యాపారం చేస్తున్నారని చెప్పాడు.

1961 అక్టోబరు 18 వ తేదీలో దిమాండు డ్రాఫ్టులోనాలు, నిర్ణీత గడువు లోపల కాను పెండరు దరఖాస్తు పెట్టినట్లు ఆయన చెప్పారు. కంపెనీ పెండరు సంపేందుకు తగినంత వ్యవధి లేదు. పెండరు పెడ్యూలు వచ్చేటరకు వేచివుండినవి సరిపోలేదు. ఎందుచేతనంటే, కంపెనీ స్థలాన్ని పరిశీలించి, ఆస్థలంలో అభివృద్ధి పనులకు సంబంధించి ఏ మేరకు చెయ్యవలసిందీ అంచనా తయారు చేసుకోవచ్చు.

లేట్ చీఫ్ ఇంజనీరుకు 1971 జనవరి 6 వ తేదీన సూపరింటెండింగ్ ఇంజనీరు పంపిన లేఖను గురించిన సమాచారం తనకు ఏమీ తెలియదని సాక్షి చెప్పాడు. యస్. ఇ. వద్దనుండి ఆ లేఖను సి. ఇ. ఆఫీసుకు తీసుకువెళ్ళానా లేదా అని న్యాయమూర్తి ప్రశ్నించాడు.

ఏ. ఇ కి యివ్వకపోవడం ఒక సిబ్బంది తనకు తనకు యిచ్చినట్లు సుబ్బారామిరెడ్డి చెప్పాడు.

తరువాత కారెంపూడినుండి ఏలూరుపాడు వెళ్ళేటప్పుడు, దారిలో కొందరు వ్యక్తులకు యివ్వవలసిందిగా ఆ యా డివిజనుల్లో గుమాస్తాలకు చీటీలు కవర్లు యిస్తూంటారని అన్నాడు. అయితే ఏ ఎరిస్తికల్లో తనకు ఆ లేఖ యిచ్చినదీ యిప్పుడు తనకు తెలియదని అన్నాడు.

ఆ సమయంలో తన పెండరు అమోదించలేదని కూడా ఆయన అన్నాడు.

పేరుబొట్లపాలెం డీప్‌కట్ పనిని రీటెండరుగా ఎందుకు పిలగొట్టలేదో తనకు తెలియదని చెప్పాడు. పేరుబొట్లపాలెం డీప్‌కట్ పొడవు రెండుస్తోళ్ళ పైన వుందనీ దానిని పెండరు తక్కువకు అడ్డుతో పూర్తిచెయ్యడానికి ఒక కంట్రాక్టరుకు యివ్వడం మంచిదని 1971 అక్టోబరు 16 న తాను ఒక లేఖ రాసినట్లు చెప్పాడు.

ఆ పనిని పరిశీలిస్తే కాంట్రాక్టర్లు మధ్య పోటీ పెరుగుతుందనే వాదనతో అంగీకరించక, 1968 లో యిచ్చిన కాంట్రాక్టు అకు మాత్రమే ఆ పని పనిగుంటబడింది.

1968 లో ఆ పనిలో ఒకటి రెండు దశలలో మాత్రమే పనిచెయ్యడానికి రాజగోపాల్ రెడ్డి అండ్ కో అంగీకరించిందని అన్నాడు.

పెండరు దరఖాస్తులు పెట్టే సమయంలో, బయటివారు చాలామంది ఆసక్తి కన్స్ట్రక్షన్ కంపెనీతో సంబంధాలు వున్నప్పటికి, వారితోనూ పెండరుదారు సంప్రదించలేదు అంతకుముందు శ్రీ సుబ్బారామిరెడ్డి న్యాయవాది శ్రీ భాసుమురంగారెడ్డి చెప్పారు.

శ్రీ రామచంద్రారెడ్డి రాజీనామా

ఆ కంపెనీలు ఒకదానితో మరొకటి పోటీపడుతున్నాయనీ, రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాజెక్టులో ఆ కంపెనీలు ఎలా చేస్తున్నాయనీ అన్నాడు. శ్రీ జి. రామచంద్రారెడ్డి ఎం. ఎల్. సి. గా ఎన్నికైన తర్వాత, ఒక కంపెనీలో ఆయనకు గల భాగస్వామ్యానికి రాజీనామా యిచ్చారు.

తమ కంపెనీ ప్రత్యేక రేజుము తెలిపిందని, రు. 22 లక్షల పనులు కాంట్రాక్టు పని తమకు యిచ్చారనీ సాక్షి చెప్పాడు

1971 జూలైలో రాజగోపాలరెడ్డి అండ్ కంపెనీ కాంట్రాక్టు రద్దయిన తర్వాత, 1972 జనవరిలో తమ కంపెనికి కాంట్రాక్టు వచ్చిందని సాక్షి చెప్పాడు. ఆ మధ్యకాలం ఆదునేలలోను కట్టలో నీరు, బురద పేరుకు పోయిందని అన్నాడు.

పని మధ్యలో అవుచెయ్యకుండా కొనసాగిస్తే నీరు, బురద పేరుకొని వుండేవి కావని. నీరు క్రమంగా తొడిసేయడంతో బురద పేరుకు పోకుండా తవడం సాధ్యం అయేది కాదని అన్నాడు. అయినప్పటికి చేసేకాలంలో రోజుకు మూడు నాలుగు గంటలపాటు విద్యుత్ అపివేయడంవల్ల పని సాగలేదని అన్నాడు.

ఇతర డీప్‌కటలు, ఉపకాలువ, అగ్నిగుండాల, త్రిపురాంతకం గురించి వ్రాస్తూ వివిధ ఒరిజినల్ కాంట్రాక్టులను రద్దుచేసి, కొత్త పెండర్లు పిలవడాయనీ. వాటిలో ఎక్కువ పెండర్లు పిలవడాయనీ శ్రీ సుబ్బారామిరెడ్డి చెప్పాడు.

తమ కంపెనీ సమస్త వనరాన్ని అమలు జరిపి, యిప్పటికి 80 శాతంగుకు పైగా రు. 131 లక్షల విలువపనికి ఎనుకను పూర్తి చేసినదని అన్నాడు.

తమ కంపెనీ హెచ్చురేట్లు వెయ్యలేదనీ, కంపెనీ తప్పులేకుండా కాంట్రాక్టు వాడగు పిలవబడ్డాడు పైగా పాడిగిం ఎవరికి తే, 20 శాతం ఎక్కువగా యిస్తామనే విధంగా ఒప్పందంలో వుండకపోవడం అందుకు కారణమనీ ఆయన చెప్పాడు.

సత్యనారాయణ సాక్ష్యం

పేరుబొట్లపాలెం డీప్‌కటకు చెందిన మిగిలిపోయిన పని పూర్తి చెయ్యడానికి పెండర్లు పిలవవలసిందిగా చేసిన ప్రతిపాదనను అప్పటి చీఫ్ ఇంజనీరు సిఫారసు చేసినప్పుడు, పూర్తయిందనిపిస్తే మేటు అయినందులేదని నాగార్జునసాగర్ కెనాల్స్ డిప్యూటి చీఫ్ ఇంజనీరు శ్రీ ఎ. సత్యనారాయణ మొన్న చెప్పాడు

చీఫ్ ఇంజనీరు తనవద్ద రివైజ్డ్ ఎస్టిమేట్లు లేకుండా, పెండరు పిలవడానికి సారాంశంగా, సిఫారసు చెయ్యాడాని, డిప్యూటి చీఫ్ ఇంజనీరు తెలిపాడు.

కాని 1971 జూన్‌లో ప్రభుత్వం చేసిన నిర్ణయం దృష్ట్యా మూడు సీజన్లు అంతకంటె ఎక్కువ కాలం ఎస్టిమేట్లు క్రాస్ చెయ్యరాదనీ, డీప్‌కట్లు బురద పరిస్థితితో నిమిత్తంలేకుండా ప్రారంభించవలసి వుంది, అందుచేత, తనవద్ద రివైజ్డు అంచనాలు లేకపోయినప్పటికి, ఆ ప్రతిపాదనను సిఫార్సు చెయ్యాలని చీఫ్ ఇంజనీరు తాపించి వుండాలని సాక్షి చెప్పాడు.

ప్రభుత్వపర్యటనలు వృత్తాన్తాలూ యీ ప్రతిపాదన అమలు తక్షణానికి సిఫారసు చేసినట్లు చీఫ్ ఇంజనీరు తాపించి వుండవచ్చునని అయన చెప్పాడు.

ఉండర్లను చీఫ్ ఇంజనీరు సిఫార్సు చేసిన దృష్ట్యా. పెండరుదార్లతో ఏ. ఇ లేక యస్ ఇ సమస్యకుయ్యే పరిస్థితి లేదు ఒకవేళ తాను అటువంటి సమస్యకు అయ్యుప్పటికి పరిస్థితిని వ్యతిరేకంగా మార్చలేదు.

ఏ ఇ శేషం (పాపెసింగ్ ఏజెన్సీ మాత్రమే అని చెప్పడం సరికాదు. పెండర్ల విషయంలో యస్. ఇ చేసిన సిఫార్సులను ఆయన తరిశీలించాడు.

పెండర్లను ఆమోదించే విషయంలో, అంతకు ముందే నిర్ణయం జరిగిపోయిందా అనే అంశంపై డిప్యూటి చీఫ్ ఇంజనీరు ఏ మీ చెప్పలేకపోయాడు.

పనిపాడనను సిఫార్సు చేస్తూ యస్. ఇ. రాసిన లేఖలో, దర్శి కాలూకాకు చెందు వరకూ చేస్తామని అన్నట్లు ఇరిగేషన్ మంత్రి యిచ్చిన హామీని వ్రాస్తామింది. ఆ దశలో డీప్‌కటలను ఆపుచేస్తే ప్రభుత్వానికి అధనంగా వ్యయం అవుతుందనీ, పని ప్రారంభించడంవల్ల, వర్షాలవల్లకి గురైన దర్శి తాలూకా ప్రజలకు ఉపాధి కలిగిస్తుందనీ తెలిసినట్లు సత్యనారాయణ చెప్పాడు.

చీఫ్ ఇంజనీరు సిఫారసు

చీఫ్ ఇంజనీరు యీ ప్రతిపాదనను ప్రభుత్వానికి సిఫార్సుచేస్తూ, పై అంశాలను పేర్కొనకుండా, యస్. ఇ. లేఖను మాత్రం దానికి జతపరిచాడు. ఆ అంశాలను చీఫ్ ఇంజనీరు వ్యక్తిగతంగా పరిశీలించారో లేదో తనకు తెలియదని సాక్షి చెప్పాడు.

ఖరీదు కాలువకు సంబంధించిన అన్ని పనుల స్థానాన్ని ప్రణాళిక క్రింద కేటాయించిన రు. 1484 లక్షలతోని పూర్తిఅయిపోయాయి 19 వ అక్టోబరులో తాను ప్రభుత్వానికి చెప్పి, తన్ను దారి పట్టించినదంతా సరికాదని 1964 జూలై నుండి 1969 ఆగస్టు వరకు ఎగువసేన నాగార్జునసాగర్ కెనాల్స్ చీఫ్ ఇంజనీరు శ్రీ వి. సూర్యనారాయణ చెప్పాడు.

రు. 1313 లక్షలతో ఆ పనులను కొనసాగించడం అసాధ్యమని పూర్తిగా తెలిసిన విషయమే. కాంట్రాక్టరుతాంతో పేరుబొట్లపాలెం డీప్‌కట్ పొన్నప్పటికి, ప్రభుత్వం వద్ద నిధుల కొరత వున్నప్పటికి కాలవ చివరివరకు పనులు నిర్వహించడాన్ని కేంద్రానికి సమర్పించే ఉద్దేశ్యంతో పేరుబొట్లపాలెం డీప్‌కట్‌ను చేపట్టవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కోరింది అని చెప్పారు.

ఎక్కువగా కేంద్ర నిధులు

ఇహంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుండి ఎక్కువగా నిధులు రాబట్టాలని వాంఛించి వుండవచ్చునని, 1968-69 లో తాను సి. ఇ. గా వున్నంతవరకు యీ విషయంలో ప్రభుత్వం ఎక్కువ పరిశ్రమ అయిందనీ, అందువల్ల కాంట్రాక్టరుకు వెంట వెంటనే డబ్బు చెల్లించడంలో కష్టం లేకపోయిందని అన్నాడు. సి. ఇ గా తాను కొనసాగివుంటే కాంట్రాక్టులో పేర్కొనబడిన మేరకు కార్యక్రమాన్ని అమలు జరిపింది వుండేవాడినని, అవసరం అయితే, ఎడమ కాలువకు కేటాయించిన మొత్తంతో పాటు కుడి విషయంలో తగు విధంగా సర్దుబాటు చేసేవాడినని ఒక వత్తిడి తమకు ఏమైనా సమాధానం చెప్పాడు.

అయితే యీ విషయంలో పరిశీలించడానికి వీలుగల నిబంధనలు ఏవీలేవు. 1968-69లో ఎడమ కాలువకు రు. 6.40 కోట్లు కుడి కాలువకు రు. 3.50 కోట్లు కేటాయించినప్పటికి, వాస్తవంగా ఒక్కొక్క కాలువకు రు. 4.50 కోటు ఖర్చు పెట్టినట్లు సాక్షి చెప్పాడు.

ప్రాజెక్టులకు ఒక ప్రత్యేక శ్రేణి ఉంటే బాగుండేదనీ, కాని రెండు ప్రాజెక్టులు శ్రేణిలో వి డబ్బు డి. శ్రేణిలో సాంకేతికంగా ఎక్కువైనవారనీ శ్రీ సూర్యనారాయణ చెప్పాడు.

చక్రాలను నిరంతరం కదలికలోనే ఉంచుదాం !

వ్యక్తి, ప్రవృత్తినమనుసరించి సేవానిరతి మూపురిగొన్న సుమారు రెండు లక్షల మంది సముదాయమే ఆగ్నేయరైల్వే కుటుంబం. దేశంలోని తొట్టతొలి—తుక్కు ప్రాంతాలతో ముప్పేటగా అల్లుకు పోయిన ఆగ్నేయరైల్వే

గత కొలదికాలంగా దేశ ఆర్థికాభ్యుదయానికి ఆటంకపట్టు వంటి రైల్వే రవాణాను కొన్ని ఆరాచక శక్తులు కుంటుపరుస్తూ వర్తక వ్యాపారాలకు, జన సామాన్యానికి ఆటంకాలు కల్పిస్తున్నాయి.

అయినప్పటికీ, తరతరాల రైల్వే సంతతి నిరంతర త్యాగ నిరతితో నిర్మించిన సత్సాంప్రదాయాల ఒరవడిలో ఆగ్నేయరైల్వే ఉద్యోగుల జాతి పిలుపుకు జాగరూకులై మేల్కొని సమాధానమిస్తారని ఆశిస్తాము.

ప్రతి సంక్లిష్ట సమయంలో అవసరాల మేరకు ఎదిగి మహోన్నత దేశ భక్తినీ, మహత్తర ధర్మ నిరతినీ రుజువు పరచిన మీపైగల మా అచంచల విశ్వాసంలోనే మన నిజమయిన శక్తి దాగివుంది.

దేశ పురోగమన పథంలో ఆగ్నేయరైల్వే ఉద్యోగులమయిన మనం ఎల్లవేళలా ముందే వుంటూ వస్తున్నాం. ఎప్పటికయినా అలానే వుంటాం.

medium

ఆగ్నేయ రైల్వే

గుల్బర్గాలో కాంగ్రెసు గెలుపు

బెంగుళూరు, ఏప్రిల్ 23

గుల్బర్గాపియోకవర్గంనుండి లోక్‌సభకు జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ సిద్ధరామిరెడ్డి తన సమీప సిండికేట్ అభ్యర్థి శ్రీ చంద్రశేఖర రెడ్డిపై 37,791 ఓట్లు అధికంతో ఓడించారు.

ఈ నియోకవర్గంలో పోటీచేసిన జనతా పక్ష మరో ముగ్గురు అభ్యర్థులు దరావత్తు లను కోల్పోయారు.

శ్రీలంక ఘటనల్లో అమెరికా హస్తం

కొలంబో ఏప్రిల్ 23

ఇటీవల శ్రీలంక ప్రతిపక్షం యునైటెడ్ నేషనల్‌పార్టీ తలపెట్టిన ఆందోళనలో అమెరికా హస్తం వున్నదని కొలంబో వార్త సంస్థ డిసెనెస్ నేడు విమర్శించింది.

కొలంబోలోని అమెరికా రాయబార కార్యాలయంలో పాదువి కొంత మంది వ్యక్తులు తయారుచేస్తున్న పత్రికా ప్రకటనం యునైటెడ్ నేషనల్ పార్టీ నడుపుతున్న విషయం అందరికీ తెలిసింది అని ఆ సంస్థ పేర్కొ

సిక్కిం ఎన్నికల తీరుపట్ల హర్షం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

సిక్కింలో ప్రశాంతంగా ఎన్నికలు జరిగినందుకు ఇక్కడి అన్ని వర్గాల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు

1973 మేలో ఢిల్లీలో జరిగిన త్రైపాక్షిక సమావేశం మేరకు ఆక్కడ ఎన్నికలు జరిగాయి

మునిసిపోటు ప్రాతిపదికపై సార్వత్రిక ఎన్నికలు జరగడం సిక్కింలో ఇదే మొదటి సారి ఎన్నికల కమిషన్ ఎన్నికలు విస్తృతంగా నిర్వహించింది.

సిక్కిం కాంగ్రెస్ మెజారిటీ సాధించడం ఆశ్చర్యమేమీ కాదుకాని అంతర్జాతీయ స్థాయిన మెజారిటీ సాధించడం మాత్రం కొత్త ఆశ్చర్యమే కలిగించింది.

ఇప్పటి ఎన్నికలు నరిజాలు గత సంవత్సరం జరిగిన ఆందోళన విషయాన్ని ప్రజా ఆందోళన అన్న విషయాన్ని రుజువు చేస్తున్నాయి

నేషనల్ అసెంబ్లీకి ప్రత్యక్షంగా ఎన్నికయిన 31 స్థానాల్లో ప్రజా పార్టీగా ఏర్పడిన సిక్కిం కాంగ్రెస్‌కు 29 స్థానాలు లభించాయి మరో స్థానం పరిషత్ ఎకటేంద్రవలసివుంది

నిర్దిష్ట రాజకీయ ఆర్థిక కార్యక్రమం వున్న సిక్కిం నేషనల్ పార్టీకి 1 స్థానం దక్కగా కాజా దొంగరమూ లేని ఇంకో పెంటెందుకాని పరిషత్ అభ్యర్థులు కాని ఒక్కరు కూడా రాకపోవడం గమనార్హం. ఎన్నికల కమిషన్ ఎన్నికలు విస్తృతంగా నిర్వహించింది.

యురేనియం అక్రమ రవాణా ముఠా అరెస్టు

జెమ్‌షెడ్‌పూర్, ఏప్రిల్ 23

ఆయుధాలు నుండి పాకిస్తాన్ వైపు పెద్దమొత్తం యురేనియాన్ని దొంగతనంగా తరలిస్తున్న ముఠాను పోలీసులు ఇక్కడి అరెస్టు చేశారు

పోలీసులు కొన్ని ప్రాంతాలపై దాడులు చేసి ఒక పోలీసు కానిస్టేబుల్‌తో సహా మొత్తం ఆరుగురిని అరెస్టు చేశారు

దాదాపు అయిదు కిలోగ్రాముల యురేనియం పోలీసు స్వాధీనం చేసుకున్నారు

గత కొద్దిరోజులుగా యీ మూడు యీ ప్రాంతంలో తమ కార్యకలాపాలను రహస్యంగా కొనసాగిస్తున్నారని, కలకత్తా, నేపాల్ గుండా యురేనియంను దొంగతనంగా తరలిస్తున్నారని పోలీసులు చెప్పారు

సభలు-సమావేశాలు

కృష్ణాజిల్లా విద్యార్థి ఫెడరేషన్ ముఖ్య కార్యకర్తల సమావేశం ది. 28-4-74 (ఆదివారం) మధ్యాహ్నం 12 గంటలకు విజయవాడ ఆరండల్‌పేట కార్యాలయంలో జరుగుతుంది.

రేడియో

శుక్రవారం ఏప్రిల్ 26
శక 1896 వైశాఖ 6

హైదరాబాద్ - ఎ

40.4 మీ 7140 కి.హె.

6.10 భక్తిరంజని: యాదగిరి లక్ష్మీనరసింహ సుప్రభాతం, సంప్రదాయ కీర్తనలు 7.2) చిత్రసీమ ఇద్దరు మిత్రులు, మానవుడు దానవుడు మాతృదేవత, వాడే వీడు. 7.45 సంగీత సుధ ఎస్. ఎస్. గాన సరస్వతి: 1 10 సంగీత సుధ: ఎస్ రమణి వేణువు. 8 00 సందార మాల. అనురాగపు చాయలు. కథాంశ రచన: పి ఎస్, నారాయణ 7.45 చిత్రసీమ. 'అభిమానవంతులు' నుండి గేయాలు. 8.30 లలిత సంగీతం. పి శ్రీనాథ్ 8 45 పద్యరూపకం. 9 15 ఆనందగేయాలు: 9.31 కర్ణాటక సంగీతం (విజయవాడనుండి రిలే). 10.30 సమాప్తి.

విజయవాడ

357 1 మీ (840 కి.హె.)

6 05 భక్తిరంజని: దేవతా కీర్తి గేయం దేవీ స్తుతి, నాతెనని. 7 45 సంగీత శ్రవణ (జానపద్యాలు) 11.45 చిత్రతరంగిణి కారదు, పవిత్రహృదయాలు, తెలివిగలవాడు, మా ఇంటేల్పు. 12.00 కన్నడ. వేణువు. 1.20 చిత్రతరంగిణి భాగ్య దేవత, చిట్టిచెల్లి, పిచ్చిపాప్లు: 1.30 తెలుగులో శ్రీ కార్యక్రమము: మా పెండ్లియుండి - కథానిక రచన: టి వరలక్ష్మి 4.10 చిత్రతరంగిణి. దత్తపుత్రుడు, కలెక్టర్ జానకి కన్యశుల్కం, ప్రేమఖైదులు. 5 31 కన్నడ వేణువు 6.20 చిత్రతరంగిణి, బడిపంతులు సంపూర్ణ రామాయణం భక్త తుకారాం 6 30 వార్తావరణం. 8.15 పురవేదిక. 8.31 ఈరోజు పార్లమెంటులో 9 30 వి. ఎస్. నారాయణ 7.45 చిత్రసీమ. 'అభిమానవంతులు' నుండి గేయాలు. 8.30 లలిత సంగీతం. పి శ్రీనాథ్ 8 45 పద్యరూపకం. 9 15 ఆనందగేయాలు: 9.31 కర్ణాటక సంగీతం (విజయవాడనుండి రిలే). 10.30 సమాప్తి.

28 వేల చేతి గడియారాలు స్వాధీనం

బొంబాయి, ఏప్రిల్ 23

కేంద్ర బొంబాయిలో నాంపల్లి రోడ్డువద్ద దొంగ రవాణాదార్లపై విభాగం అధికారులు దాడిచేసి 25 లక్షల విలువగల 28 వేల చేతిగడియారాలు స్వాధీనం చేసుకున్నారు

స్వాధీనం చేసుకున్న గడియారాలు జపాన్‌కు తయారైనవి "దాలీ" "జగంబ" "మొరాంజా" అన్న పేర్లు వాటిపై వున్నవి. మొదటి రెండు పేర్లు ఇటీవలి రాజకీయాల్లో 'దాలీ' రోజు రెండు పాత్రలపేర్లు.

తాజకిరాం దీక్షా, కోలంక వెంకటరావు మృదంగం 10.30 ప్రసార సమాప్తి.





PHILIPS TRANSISTOR BAHADUR DELUXE II

మీరు చేయవలసిన విధానము:

1 మెడిమిక్స్ అను ఔషధ సబ్బును కొనండి
2. మెడిమిక్స్ అను పదము M-E-D-I-M-I-X అను ఏడు ఇంగ్లీషు అక్షరములతో చేరియున్నది.
3. ఒక్కొక్క సోపు ప్యాకెట్ MEDIMIX అను పదమునందుగల ఒక్క ఇంగ్లీషు అక్షరము కలిగియుండును
4. MEDIMIX అను పదమును పూర్తిచేయుటకు కావలసిన అక్షరములను సమకూర్చవలయును.
5 ఈ ఏడు అక్షరములతో MEDIMIX అను పదమును పూర్తి చేయగలిగినపుడు ఈ అక్షరములతో కూర్చిన ఎంట్రీని రిజిస్టరు తపాలులో ఈ క్రింది అడ్రసుకు పంపవలయును.

CHOLAYIL PHARMACEUTICALS
1, Palayakata St, Madras-600023.

6 ఈ స్కీము 30-6-74 వరకు అమలులో ఉండును
7. ప్రతియొక్క సరియైన ఎంట్రీకి ఒక ఫిలిప్స్ ట్రాన్సిస్టరు PHILIPS BAHADUR DELUXE II ఉచితముగా యివ్వబడును
8 ఇందుసుగూర్చి వుత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు.
9. చోలయిల్ ఫార్మాస్యూటికల్స్ వారి నిర్ణయమే ఈ స్కీముకు తుది నిర్ణయమగును

మెడిమిక్స్ ఔషధ సబ్బు
తయారుచేయువారినుండి
వివరములకు మా డీలర్స్ ద్వారా విచారింపుడు.

శ్రీ శ్రీ శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానము

అన్నవరము
తూర్పుగోదావరిజిల్లా
* * *
కళ్యాణమహోత్సవములు
ది. 1-5-74 లగాయతు
ది. 7-5-74 వరకు
* * *
సుముహూర్తము
ది. 2-5-74 రాత్రి
గం. 2-00 లకు

తూర్పుగోదావరిజిల్లాలో అన్నవరం గ్రామములో రత్నగిరిపై వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి కళ్యాణ మహోత్సవములు ది 1-5-1974 నుండి ది 7-5-1974 వరకు అనగా వైశాఖ శుద్ధ దశమి బుధవారం లగాయతు పౌర్ణమి మంగళవారంవరకు వైభవముగా జరుపబడును భక్తుల సౌకర్యార్థమై అన్నవరం రైల్వేస్టేషనునుండి దేవస్థానము వ్రతములకు, రత్నగిరి కొండపైకి అన్ని వేళలయందును శ్రీ దేవస్థానములవారిచే బస్సులు నడుపబడును ఈ ఉత్సవములలో ప్రతిదినము వేదపారాయణ ఆధ్యాత్మిక ఉపన్యాసములు హరికథా కాలక్షేపములు, సంగీత కచ్చేరీలు, నాటక ప్రదర్శనములు ఏర్పాటు చేయబడినవి భక్తులెల్లరు శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్సవములలో పాల్గొని శ్రీ స్వామివారి తీర్థప్రసాదములు స్వీకరించి ధన్యులగుదురుగాక

శ్రీ రాజా వర్మవాయి వెంకట కృష్ణంరాజు బహదూర్,
చైర్మెన్ ట్రస్టుబోర్డు

అన్నవరం
ది 18-3-1974

(సం.) పి వెంకటరంగం,
కార్యనిర్వహణాధికారి

గమనిక తేది 1-5-1974 నుండి 7-5-1974 వరకు శ్రీ స్వామివారికి రు 201/- టిక్కెట్లపై నిత్యకళ్యాణము చేయబడును సభ్యులు మరియు వందిత సభలో ఆహ్వానితులకు మాత్రమే పారితోషికము ఇవ్వబడును

విజయవాడ .. అప్సరసినిమాహాల్ (A. C)	విజయనగరం . కృష్ణసినిమా	ఒంగోలు .... శ్రీరామ్ పిక్చర్ ప్యాలెస్	పిఠాపురం .. రాజేశ్వర
గుంటూరు .. లిబర్టి థియేటర్	ఏలూరు . రమామహాల్	అమలాపురం .... లీలామహాల్	పరంగల్లు .... లక్ష్మీటాకీస్
విశాఖపట్నం అలంకార్ థియేటర్	భీమవరం .. పద్మశ్రీపిక్చర్ ప్యాలెస్	తాడేపల్లిగూడెం .. ప్రభాత టాకీస్	తిరుపతి .... వి వి మహల్
రాజమండ్రి . కుమారిపిక్చర్ ప్యాలెస్	మచిలీపట్నం .. నటరాజ్ పిక్చర్ ప్యాలెస్	అనకాపల్లి రాజాపిక్చర్ ప్యాలెస్	కర్నూలు .. అలంకార్ టాకీస్
కాకినాడ ... విజై టాకీస్	గుడివాడ .... లీలామహాల్	చీరాల .. శ్రీ గోపాలకృష్ణా టాకీస్	అనంతపూర్ ... లీలామ్ థియేటర్
నెల్లూరు .... కనకమహాల్	రణుకు .... నరేంద్ర చిత్ర మందిర్	శ్రీకాకుళం ... సూర్యమహాల్	బళ్ళారి .. మునారక్ టాకీస్
తెనాలి .. అలంకార్ టాకీస్		హైదరాబాదు శాంతి (A C)	కడప .. రమేష్ టాకీస్
		.. .. అప్సరా థియేటరు	చిత్తూరు .... వెంకటేశ్వర (డీలక్స్ థియేటర్)

నవభారత్ ఆర్ట్ ఫిలింస్ వారి సమర్పణ నిర్మాత: పి ఎస్ ప్రకాశరావు సంగీతం టి.చలపతిరావు స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: కె.ప్రత్యగాత్మ

విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ పి. రామారావు, ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-520004. R. No. 1138/57.